Reg. No. 1118. 315874 విడిపత్రిక అణ్ణన్నర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Friday, 17-12-1943 No. 217

ముద్రలేనిగుడ్డల విడుదల

గడువు హెచ్చింపబడదని హైదరీగారి ప్రకటన

బొంబాయి, డిశంబరు 16:—

నేడు సాయంకాలము పత్రికాప్రతినిధుల సభలో ముచ్చటించుచు ఇండియా ప్రభుత్వ పారిశ్రామిక సివిల్ సప్లయిశాఖ కార్యదర్శి ఎస్. ఎస్. వి. హైదరీగారు ముద్రలేని బట్టల విడుదలవిషయమై గడువు హెచ్చింపబడ దని చెప్పిరి.

వివిధరాష్ట్రీయుల ప్రతినిధులును, సంస్థానముల ప్రతినిధులును, టెక్స్‌టయిలబోర్డువారును నిన్న నేడు నగరములో సమావేశమై ముద్రలులేని అనేకలక్షల గజములనుద్దేశించి విడుదలచేయు నేర్పాట్లవిషయమై ఒడంబడికకు వచ్చిరి. కంట్రోలు అమలుచేయుబాధ్యత రాష్ట్రీయప్రభుత్వములపైనను, సంస్థానప్రభుత్వములపైనను వుండును. గనుక ఈ సూచనలు వారికి తెలియజేయబడును. త్వరలో నిర్ణయములుగూడ వెల్లడి చేయబడును. ఈ ఋతువులో అమ్మకమగు కొన్నిరకముల దుస్తులకు తప్ప ముద్రలులేని తక్కిన బట్టల అమ్మకమునకు గడువు ఈ మాసాంతమువరకే యుండునని హైదరీగారు చెప్పిరి.

బట్టలకరువు తొలగినది

బట్టల, నూలు కంట్రోలు ఉత్తరువు మూలకముగా బట్టలకై ప్రజలు పడుచున్న యిబ్బంది పూర్తిగా తొలగిపోయినది. బట్టల ధరలు చాలవరకు తగ్గినవి. ఇదిగాక స్టాండర్డు క్లాతు విశేషముగా మార్కెటులోనికి వచ్చుటచేత ప్రజలు యెక్కువగా ఉపయోగించు బట్టలధరలు చాలవరకు తగ్గినవి. ముద్రలు లేనిబట్ట యెంత వున్నదో ప్రభుత్వమువారి కింకను సరిగా తెలియలేదు. కొంతకాలముక్రిందట అది దాదాపు 270 కోట్ల గజములుగా నుండెను.

ఔషధముల కంట్రోలు

ఔషధముల కంట్రోల విషయమున హైదరీగారిట్లు చెప్పిరి:—

డ్రగ్‌కంట్రోలు ఉత్తరువులను అమలు చేయుటమాత్రమే గాక యిటీవల చాలా ఔషధములను చెలుపలినుండి దిగుమతి చేసితిమి. ఈ ఔషధములు భారతదేశమునకు చేరినవి. కంట్రోలు ఉత్తరువులో దేశంలో తయారగునట్టియు, దేశములోనికి దిగుమతి యగునట్టి దాదాపు 800 రకముల ఔషధములు చేర్పబడినవి. వాని గరిష్ఠధరలుగూడ నిర్ణయింపబడినవి. ఔషధముల కంట్రోలు విషయమున గైకొను చర్యలను అమలు పరుచుటయందు ప్రజలు తోడ్పడవలెను. ఈ 800 మందులలో చేరనిఔషధములు చాల వుండవచ్చును. వానిని చేర్పవలెనని పారిశ్రామిక, సివిల్‌సప్లయిలశాఖకు ప్రజలు వ్రాయవచ్చును. ఇరువురు గొప్పవైద్యుల తోడనను, పారిశ్రామికుల ప్రతినిధు లిద్దరితోనును, మా డిపార్టుమెంటు ప్రతినిధితోను కూడియున్న ఈ కమిటీ విచారించి అవసరమునుబట్టి వానిని కంట్రోలుఔషధముల పట్టికలో చేర్చెదరు.

కొన్నిమందుల ధరలు సరిగాలేవు

విచారణచేయగా కొన్ని ఔషధముల ఫ్యాక్టరీలు ధరలు సరిగా లేవని తెలియవచ్చెను. వానిని సవరించుచున్నాము. ఈ కమిటీవారు అప్పుడప్పుడు స్థితిగతులను పునర్విచారించుచుందురు. దొంగవర్తకము చేయువారిపై ప్రభుత్వమువారు కఠినచర్యలు గైకొందురు. ప్రజలు పూర్తిగా సహాయము చేయనిది ఈ పని సాధ్యము కాదు. తాము కొన్నమందులకు రసీదులివ్వవలెనని ప్రజలు కోరవలెను. ఏ వర్తకుడైనను ఒక మందును అమ్మి నిరాకరించునచో వెంటనే ప్రజలు మా డిపార్టుమెంటువారికి వ్రాయవలెను. నిజముగ ఆ మందు లేకపోవుటవల్ల వర్తకుడు నిరాకరించెనో, లేక లాభమునకు అమ్ముకొనాలని ఉద్దేశ్యముతో నిరాకరించెనో విచారించి వర్తకులపై తగుచర్య గైకొనెదము. నేరము చేసిన వర్తకుని లైసెన్సు రద్దుచేయుటకు గూడ కంట్రోలు అర్డరులో యేర్పాటు కలదు.

రేపు న్యూస్‌ప్రింటు (పత్రికలకు కావలసిన కాగితము) అడ్వయిజరీకమిటీ సభలో పాల్గొన్నమీదట హైదరీగారు ఢిల్లీ బయలుదేరి వెళ్లెదరు.

నైరుతి వసిపికు

న్యూబ్రిటన్‌లో అమెరికాసేనలు

లండను, డిసెంబరు 16:—

అమెరికను సేనలు న్యూబ్రిటనులో అరాపే అనుచోట దిగినవని జనరలు మాకార్థరుకార్యాలయంనుండి అధికారప్రకటన దెలుపుచున్నది

మొదట నావలనుండి ఫిరంగులు కాల్చి తరువాత చిన్న పడవలలో అమెరికను సేనలు అక్కడ దిగాయనియు, కొద్దిమంది అమెరికనుసైనికులు మాత్రమే నష్టమైరనియు, ఒక విమానంగాని నావగాని నష్టం కాలేదనియు అధికార ప్రకటన దెలుపుచున్నది.

అమెరికను సేనలు అక్కడ దిగునని జపానువారు తలవనందున ఈవాడి వారికి దిగ్భ్రమ కలుగజేసింది. వారు ఏమాత్రం ప్రతిఘటన చేయలేకపోయిరి. కొద్ది గంటలలో శత్రుప్రతిఘటనను అమెరికను సేనలు జయించినమాట 8 మైళ్ల చోటును ఆక్రమించుకొన్నవి. అమెరికనుస్థాలు అతి స్వల్పముగా నుండెను.

ఈ పెనిన్సులామొదలో నున్న పిలేలో దీనిని కూడా మనసేనలు ఆక్రమించుకొని అక్కడయుండిన కొద్ది శత్రుసేనలను హతమార్చి రేడియోస్టేషనును నాశనమొనర్చెను.

అమెరికనువారలపై దెబ్బతీయవచ్చిన జపానువిమానాలు తిరుగగొట్టబడెను. వాటిలో రెండు నష్టమయ్యెను. ఈ చర్య మూలమున అమెరికనులకు న్యూబ్రిటనులో స్థిరపరచుకొనుటకు దొరికెను. దీనివల్ల రాబోలుకు అపాయం అధికమైనట్లు చెప్పవచ్చును.

గ్రీసువైమిత్రవిమానదాడి ఫలితం

కైరో, డిసెంబరు 16:—

గ్రీసులోనున్న విమానాశ్రయములమీద మిత్రవిమానాలు తీవ్రంగా బాంబులువేసి వచ్చుటవల్ల బాల్కనురంగంలోని జర్మనుల బలానికి పెద్దదెబ్బ తగిలినట్లయింది.

బాల్కనురాజ్యాలలోని ప్రజలే జర్మనులకు ఎదురుతిరుగుతున్నారు. దానికి తోడుగా మిత్రవిమానాలు కూడా విజృంభిస్తే అక్కడ జర్మనుసేనలకు స్థానబలిమి ఇక ఉండదు. టర్కీ సమీపంలోఉన్న దీవులలోకూడా జర్మనులు స్థిరంగాఉండి ఆ సముద్రమార్గాలను రక్షించుకోలేరు.

రూజవెల్టు అధ్యక్షుని పునరాగమనం

వాషింగటన్, డిశంబరు 16:—

మధ్యప్రాచ్య సమావేశాలకు హాజరైన రూజవెల్టు అధ్యక్షుడు అమెరికాకు తిరిగి వచ్చారు. వారు తేదీట యేసమయమున దిగి ప్రకటన దెలుపుటలేదు.

రష్యాలోని హంగరీ సేనల దురవస్థ

అంకారా, డిసెంబరు 16:—

హంగరీ ముఖ్యపట్టణమైన బుడాపెస్టులోని విశేషరిద్వారా టర్కీకి యీవార్త వచ్చింది. రష్యా దక్షిణ భాగంలో 62 వేల హంగరీసేన ఉన్నది. ఆచటి సేనను హంగరీకి రావలసినదిగా హంగరీ సైనికాధికారులు ఉత్తరువుచేశారు. కాని, ఆ సేన అచటినుండి వచ్చుటకు జర్మనులు బండ్లు సప్లయిచేయుటకు నిరాకరించారు.

యుగోస్లావియాలో గొరిల్లా యోధులు చెలరేగుతూ ఉన్నారు.

అందువల్ల హంగరీదేశానికే అపాయంకలిగిపోటట్టుగావుంది. కనుక యీహంగరీసేన స్వదేశరక్షణకొరకై ముఖ్యంగా వెంటనే రావలసియున్నదని హంగరీ ప్రభుత్వపు సెనెటుసభలో కవుంటు సిగ్గేగారు వాదించారు. ఈ సందర్భంలో సభయందు కొంత తీవ్రవాద తర్కం జరిగింది.

రాకుమార్తె ఎలిజెబెత్ నిశ్చితార్థంవార్త నిజంకాదు

లండను, డిశంబరు 15:—

రాజుగారి కుమార్తె ఎలిజెబెత్‌కన్య ఒక యువక బ్రిటిషు ప్రభువును పెండ్లాడుటకు నిశ్చితార్థం జరిగిందనిన్నీ ఆవార్త ఆమె 18 వ జన్మదినముజాడు రాబోవు ఏప్రిలులో ప్రకటింపబడునన్నీ లండనులో కొంతకాలంగా ప్రబలి అమెరికాలో ప్రకటితమైన వదంతులలో ఏమాత్రం సత్యంలేదని రాయిటరు ప్రత్యేక విలేఖరి దెలుపుచున్నాడు.

ఆమెరించినట్లు వదంతి యున్నయిద్దరు యువక ప్రభువులలో 24 యేండ్ల రట్లాండు ప్రభువుతో ఆమెకు అంతగా స్నేహంలేదు. యూస్టెస్ ప్రభువు అను నతడు రెండవ చార్లెస్ రాజు సంతతివాడు. అతడిప్పుడు ఇండియాలైస్రాయి వేవెలు ప్రభువు అగు తమ్ముడుగనున్నాడు. రెండేండ్లవరకు ఇండియాను వదిలి రాజాలడు. అతడు సులుమార్డ ఎలిజెబెత్ రాకుమార్తెతోడాన్స చేసియున్నమాట నిజమే. అలా ఆమెతో డాన్స చేసినవారలు వేరు కలరు.

రాజకీయఖైదీల ఇబ్బందులు

గవర్నరుకు విజ్ఞప్తి

మదరాసు, డిశంబరు 17:—

మదరాసు మహాజనసభ జరిపిన బహిరంగ సభలో నియమింపబడిన ఉపసంఘంవారు టి. ఆర్. వెంకట్రామశాస్త్రిగారి అధ్యక్షతను ఒక ప్రణాళికను తయారుచేసి, గవర్నరుగారికి పంపిరి. అందువారు ఖైదీలందరి విడుదలను ముఖ్యంగా కొందరినేనా విడుదల్చే, మిగిలినవారికి కష్టాలు తీరుతాయనిరి.

చాలమందిని నేరమేమిటో చెప్పక అరెస్టుచేసి నిర్బంధమునందుంచినందునను, వారికి వారి కుటుంబాలకు చాల కష్టంగా నున్నందునను, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాశాంతికి భంగకరమగు పరిస్థితులేమి లేనందునను యితర రాష్ట్రములందు ఎక్కువమందిని విడుదల చేసినందునను, యీ రాష్ట్రంలో గూడ విడుదల చేయుట మంచిదని సూచించిరి.

తంజావూరు జెయిలులో స్థలంచాలదు కావున అచట 520 మందిని ఉంచకుండా 270 మందికిఉంచి మిగిలినవారిని యింకెక్కడికైనా మార్చవలెననియు యితరరాష్ట్రాలలో నుంచినవారిని చలికాలం ముదరకుండా యీ రాష్ట్రానికి మార్చవలెనియు కోరిరి.

బంధుదర్శనం నిర్బంధాలు

ఖైదీలను బంధువులు చూచవచ్చినపుడు మధ్య ఇనుపజల్లి ఉంచుట బాగులేదనియు, రాజకీయ ఖైదీలు జట్టిబంధు సందర్శనమును నిరాకరించుచున్నారనియు తెలిపిరి.

పెరోలుపై విడుదలచేయుట ఆలస్యం చేయుచున్నారనియు జబ్బుగనున్న బంధువులను చూచునవకాశం చాలకున్నదనియు, ప్రైవేటు అట్టివిడుదల సమయమున యిబ్బందులకు పాలైనట్లుభావ్చు భావ్యాలనియు కోరిరి.

అలవెన్సులు

ప్రశాంతి కొరకై యింటి యజమానికి నిర్బంధింపబడినవుడు వారి ఆశ్రయించుకొనియున్న కుటుంబానికి మనిషికి రూ. 15 చొ॥న ప్రకారంగా నున్నవారికి వలకు రూ. 10 చొ॥న యివ్వవలెననియు సూచించిరి. భేదా వాయి చాలు కూడ ప్రభుత్వంవారు చెల్లించాలనిరి.

తంజావూరు జెయిలులో యిస్తున్న ఆహార పదార్థములు చాలలేదు. బజారులో కొనవివ్వక కంట్రాక్టరుద్వారా బస్తాకు రూ 6 చొ॥న అధికంగా యిచ్చి డిటిన్యూలు కొనుక్కుంటున్నారు. సరకు బాగుండలేదు. అల్లిపురం జెయిలులో యిప్పటి ఉప్పుడుబియ్యంవల్ల కడుపునొప్పితో బాధపడుచున్నారు. పాలు, కూరగాయలు కూడ మంచివి సప్లయిచేయాలి. జెయిళ్ల సప్లయికి కో ఆపరేటివు స్టోర్సు పెట్టుట మంచిది ముగ్గురు నల్గురు వంటవారిని నియమించాలి

జెయిళ్లలో పుస్తకాలులేవు. స్వంతంగా తెప్పించుకుంటే అధికారుల సెంసరు తనికీకి చాల ఆలస్యమగుచున్నది. హిందీ, సంస్కృతం అరవం పుస్తకాలు ప్యాసు చేయుట మరీ ఆలస్యమగుచున్నది. పుస్తకాలకు 20 మాత్రమే ఉండాలని పరిమితి పులడ కూడదు.

ఉత్తరాలు

ఉత్తరాలు అధికారులు చదివి అందజేయుటకు 15 రోజులు ఆలస్యం చేయుచున్నారు. వెంటనే అందజేయుచుండాలి. ప్రభుత్వానికి ఖైదీలుపంపే ఫిర్యాదులు అందనివ్వడం లేదు.

నెలకు నాలుగు ఉత్తరాలు అందుకొని రెండుమాత్రం వ్రాయుట కనుమతించుచున్నారు. డిటిన్యూలు జెయిలులోనుండి స్వంతవ్యాపారంచూచుకోవచ్చు, అన్నులనుధరించనచ్చని డిక్షెన్సు రూలు 15 జెలుపుచున్నది. కావున ఉత్తరాల సంఖ్యకు పరిమితి యుండరాదు.

అలిపురం జెయిలులో మామూలు ఖైదీలకున్న సౌకర్యాలుగూడ రాజకీయ ఖైదీలకు యివ్వకుండా యున్నారు. సరుసనరొట్టి స్నానం వైద్యసౌకర్యాలు బాగలేదు. సి. తరగతి ఉండనేరాదు. డిటిన్యూలలో బొత్తిగా తరగతి విభేదంకూడదు.

వీరంతా సాధారణ నేరస్తులుకారు. గనుక, రాజకీయ ఖైదీలకు సాధారణ ఖైదీలకన్న ఎక్కువ సౌకర్యము లిచ్చి మర్యాదగ చూడవలెనని, అర్జీదారులు కోరుచున్నారు.

గాంధిసతి నిర్బంధం

విడుదలచేయు ఉద్దేశంలేదని అమెరి ప్రకటన

లండను, డిసెంబరు 16:—

శ్రీమతి కస్తూరీబాయి గాంధీ ఇప్పుడున్నచోటనే వుండడం బహుభద్ర మని ఇండియామంత్రి అమెరీ కామన్సుసభలో ఒక కార్మిక పక్ష సభ్యునిప్రశ్నకు ప్రత్యుత్తరంగా ప్రకటించాడు. మన్‌చెస్టరు ప్రభువు వాదాన్నే అమెరీ పునరుచ్చరించాడు.

ఒకవేళ శ్రీమతి కస్తూరీబాయి గాంధీ విడుదల కోరితే, ఆ విడను విడుదలచేస్తారా అని సోర్సెన్స్ వేసినప్రశ్నకుప్రత్యుత్తరంగా ఇండియామంత్రి అమెరీ ఇలా అన్నాడు: "బంధుసందర్శనానికి ఆవిడకు అధికారులు అనుమతి ఇచ్చినారు. ఆమెను విడుదలచేసే సంగతి ఆలోచించి, వైద్యులసలహా మేరకు, ఆవిడను ఇప్పుడు వున్నచోట వుంచడమే మంచిదని అధికారులు నిర్ణయించారు."

అయితే వైద్యులు ఆమెవిడుదలను నిషేధరకు చేసినప్పుడుగాని, లేక ఆవిడే నిర్బంధం తొలగించమని కోరినప్పుడుగాని ఆవిడను విడుదలచేస్తారా? అని తిరిగి సోర్సెన్స్ వేసిన ప్రశ్నకు "అదంతా ఇండియాప్రభుత్వానికే సేనుపదలి పెట్టవలసివున్నది." అని అమెరి జవాబు చెప్పినాడు.

సార్జంటుగారి ప్రణాళిక

అంతర్విశ్వవిద్యాలయబోర్డు ఆమోదము

హైదరాబాదు, డిసెంబరు 17:—

భారతదేశంలో యుద్ధానంతర విద్యావృద్ధి విషయమై ఇండియా ప్రభుత్వమువారికి జాన్ సార్జెంటుగారు సమర్పించిన ప్రణాళికను ఆమోదించుచు అఖిలభారత విశ్వవిద్యాలయబోర్డువారు నేడు సమగ్రమైన ఒక తీర్మానము గావించిరి.

చర్చిల్ ప్రధానికి న్యూమోనియా

కాని ఆందోళన చెందనవసరంలేదు

లండను, డిశంబరు 16:—

చర్చిల్ ప్రధాని అస్వస్థులై వున్నారని నేడు కామన్సుసభలో ఉపప్రధాని అట్లీ ప్రకటించాడు.

అట్లీ యిలా అన్నాడు: చర్చిల్ ప్రధానికి కొలది రోజులుగా జలుబుచేసివుండినది. ఇప్పుడు ఎడమ ఊపిరితిత్తిలో నుమోనియా లక్షణములు కనుపించినవి. ఇతరత్రా ఆయన దేహపరిస్థితి ఈ సందర్భములలో వుండగలిగినంత సంతృప్తికరంగా వున్నది. ప్రధాని కెయిరోనుంచిరాగానే ఆయన ఆరోగ్యం నిమ్మళంగా వుందనే ఈడెన్ మంత్రి మనతో చెప్పినాడు.

వైద్యులు వెల్వరించిన కడపటి బులెటిన్ ప్రకారం చర్చిల్ ప్రధాని ఆరోగ్యంలో కొంత అభివృద్ధి కనిపిస్తున్నది.

చర్చిల్ దేహపటుత్వం

సాధారణంగా చర్చిల్ గట్టి దేహపటుత్వం గలవాడు. ఎంతదెబ్బకైనా తాళగలడు త్వరగా తిరిగి మళ్ళీ అసాధారణమైన రీతిని కోలుకోగలడు. ఇప్పటికి మూడేండ్లుపైగా ఆయన దేశాన్ని ఆత్యుత్సాహంగా నడిపించిన విషయమే ఆయన దేహపటుత్వమునుగూర్చి చెప్పకయే చెప్పుచున్నది.

ఆందోళన అనవసరం

చర్చిల్ ఆరోగ్యం ఏమంత ఆందోళనకరం గాదని రాజకీయ వర్గములలో అనుకుంటున్నారని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు. కడపటి బులెటిన్‌లో చర్చిల్ ఆరోగ్యం విషయం మరీ అంత ఆందోళన చెందవలసిన పనిలేదని తెలియవచ్చునని పలువురు ఆశిస్తున్నారు.

మొట్టమొదట నుమోనియా లక్షణములు ఎప్పుడు బయటపడేదీ తెలియదు. అందుచేత ఎన్నాళ్ళీజబ్బుతో చర్చిల్ బాధపడవలసి వుంటుందో చెప్పడానికి లేకుండావున్నది. ఇటీవల చాలాదూరం ప్రయాణంచేసివచ్చిన తదనంతరం ప్రధానికి ఈ జబ్బురావడంచేత పార్లమెంటు సభ్యులు ఆందోళన చెంది వున్నారు.

చర్చిల్ కెయిరో, టెహరాన్ ప్రయాణాలు సాగించేందుకు పూర్వం అయనకు కొంచెం జలుబు, కొంతనొప్పిగా వుండినవి. అప్పుడు వైద్యులు ఇంజెక్షనులిచ్చారు. తాత్కాలికంగా జ్వరంవచ్చింది. కాని ఆరోగ్యంలో అభివృద్ధికలిగింది.

స్టాకు ఎక్స్‌ఛేంజిలో హర్షం

చర్చిల్ జబ్బుగూట స్టాక్‌ఎక్స్‌ఛేంజి మార్కెట్‌లో హర్షం ఏర్పడడానికి కారణమైనది. బ్రిటిష్ గవర్నమెంటు సెక్యూరిటీలు పైకం విలువలో 16 వ వంతు తక్కువలు మారినవి. అయితే ఈ తక్కువలు బహుకొంచెం గనుక, మరి తొందరిగా పరిస్థితి విషమించలేదనే భావించవచ్చునని రాయిటర్ విలేఖరి వ్యాఖ్య.

భారతదేశ క్షామము

'లైఫు' పత్రిక వ్యాఖ్య

న్యూయార్కు, డిసెంబరు 18:—

'10 లక్షలమంది భారతీయులు మరణించుచున్నారు. విపరీతముగా నోట్లు చెలామణిచేయుటచేత యెంత అనర్థము కలుగుచున్నదో ఇందువల్ల తెలియనగును' అను శీర్షికను 'లైఫు' అను పత్రిక నాలుగుపుటల నిండుగా భారతక్షామమునకు సంబంధించిన చిత్రపటములను ప్రకటించుచున్నది. మరణించినవారి పట్టికకు సంబంధించిన ఒక శీర్షికను పత్రిక ఈ క్రిందివిధముగా వ్రాయుచున్నది. ఈ విపత్తుకు అనేకకారణములు చెప్పుచున్నారు. కాని నిజస్థితియేమన, 1941, 42 సం॥ రములకంటె ఈ సంవత్సరము భారతదేశములో 58567 వేల టన్నుల ధాన్యము యెక్కువగా నుండెను. స్థానికముగా ధాన్యపుకొరత యుండిన మాటవాస్తవము. కాని ఈ విపత్తుకు ముఖ్యముగా రెండుకారణములు కలవు. ఒకటి భారతదేశములో రాష్ట్రీయ స్వపరిపాలనను భగ్నమగుట రెండవది విపరీతముగా నోట్లు చెలామణి చేయుట.

జయప్రకాశ నారాయణ్‌గారి హేబియస్ కార్పస్ దరఖాస్తు

లాహోరు, డిసెంబరు 17:—

జయప్రకాశ నారాయణ్‌గారిని డిటెన్షనులో నుంచరాదని కోరుచు పూర్ణిమా బెనర్జీ బాఖలుచేసిన హేబియస్ కార్పస్ దరఖాస్తును ప్రధానన్యాయమూర్తి, న్యా॥ అబ్దుర్ రహమానుగారలతో కూడిన లాహోరు హైకోర్టు డివిజన్ బెంచివారు నేడు కొట్టివేసిరి.

పాకిస్థాన్ ఎక్స్‌ఛేంజిలో హర్షం

చర్చిల్ జబ్బుగూట స్టాక్‌ఎక్స్‌ఛేంజి మార్కెట్‌లో హర్షం ఏర్పడడానికి కారణమైనది. బ్రిటిష్ గవర్నమెంటు సెక్యూరిటీలు పైకం విలువలో 16 వ వంతు తక్కువలు మారినవి. అయితే ఈ తక్కువలు బహుకొంచెం గనుక, మరి తొందరిగా పరిస్థితి విషమించలేదనే భావించవచ్చునని రాయిటర్ విలేఖరి వ్యాఖ్య.

ఆంధ్రా ఆయిల్ ఎక్సుపెల్లర్లు

END DRIVE EXPELLER

బలిష్టమైన భాగములు.

సులభమైన పనితనము.



నూనె చాలహెచ్చుగా యిచ్చును.

దిగుబడికి గ్యారంటీ ఇవ్వబడును.

ఇంతవరకు యే ఎక్సుపెల్లర్సులోను వుపయోగించనటువంటి స్పెషల్ వరం డ్రైవు అమర్చబడినందున చులకనగా నడవడమే కాకుండా పవరు చాలా తక్కువగా తీసుకొని హెచ్చుపని యిచ్చును. బిబిల్ వీల్సు అవసరములేదు.

ఎక్సుపెల్లర్సు బెజవాడ స్టాకుమంచి వెంటనే డెలివరి యివ్వబడును.

సూర్యప్రకాశరావు:

డైమండు మెషినరీ మాన్యుఫ్యాక్చరింగు వర్క్సు, బెజవాడ.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:

ఆంధ్రా యింజనీరింగు కంపెనీ, బెజవాడ.

ప్రొప్రయిటరు:—సి. వి. రెడ్డి, బి. ఏ.

నోటీసు

కర్నూలు డి॥ ము॥ కోర్టులో
అస్సలు నెం. 367/1948
వాది:—ప్రొగటూరు రాంజిరావు.
ప్రతివాదులు:—సబ్బాబూ పురపు నన్నుబూ వగైరాలు.

ఈ నెంబరులోని ప్రతివాదులపైన ఆయకపత్రముపైన దావా రు 100-0-0 రాబట్టుకొనుటకు దాఖలు చేయబడినది. అందులో 2 వ ప్రతివాది పబ్బాబాయి కూతురు బూమా అను నామెకు సమను ముట్టనందున ఆంధ్రపత్రికలో ప్రచురించునట్లు వుత్తరవు చేస్తూ వాయిదా 8-1-1944 నాటికి వేసినారు. ఆక్షేపణయుండేవారు వాయిదారోజున 11 గంటలకు హాజరయి తెలుపుకొనుటకు ఈదావా పరోక్షముండు తీర్మానించబడును.

కర్నూలు 11-12-43 } కె. అచ్చయ్యశెట్టి, బి. ఎ. బి. ఎల్. వాదివక్కీలు.

ప్రకటన

అనంతపురం మునిసిపాలిటీ

సవరణకాబడిన 1920 వ సం॥పు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టుయొక్క శెక్షన్ 78 యొక్క సబ్‌శెక్షన్ (3)క్రింద యివ్వబడిన ప్రకటన.

మదరాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టు క్రిందగాని లేక యితర చట్టములక్రిందగాని మినహాయింపుకాబడిన భూములుతప్ప అనంతపురం సరిహద్దులలోగల యావత్తు ఖాళీభూములపైన (అనగా వ్యవసాయ కార్యము నిమిత్తం ప్రత్యేకముగా ఉపయోగింపబడనట్టియు, కట్టడములచే ఆక్రమింపబడనట్టియు, లేదా వాటిసమీపమున నుండనట్టియు, వాటిలో చేరియుండనట్టియు) పాలీ విస్తీర్ణమునుబట్టి శేయము జారీలో వుండు పద్ధతికిబదులు ప్రతి భూమియొక్క మూలవిలువనుబట్టి యీ క్రింద కనబరచిన అనగా (30-8-43 తేదీయొక్క 487 తీర్మానములో నిర్ణయించబడిన) రేట్లప్రకారం ఆస్తిపన్ను 1-4-1944 తేదీనుండి విధించవలయునని అనంతపురం మునిసిపల్ కౌన్సిలువారు 26-7-43 తేదీయొక్క 105 నెంబరుగల తీర్మానముద్వారా వుద్దేశించియున్నారు. సదరు వుద్దేశమునకు ఆక్షేపణలుగాని, సలహాలుగాని వున్నయెడల 25-1-44 తేదీలోగా మునిసిపల్ ఆఫీసుకు అందజేసినయెడల అవి కౌన్సిలువారిచే ఆలోచింపబడును.

సాధారణకార్యములకై వేయబడు ఆస్తిపన్ను		నూటికి అర్థ అ. 4 సం॥మునకు నీటి మరియు మురికి—
కాల్వలపన్ను	అ. 2	డిటో
పాయిఖానా పన్ను	అ. 1	డిటో
దీపపు పన్ను	అ. 1	డిటో

అనంతపురం మునిసిపల్ ఆఫీసు, 10-12-1943. } సి. వి. విఠ్ఠలయ్య, కమీషనరు డెలిగేటీ.

ఒక విజ్ఞప్తి

బెజవాడ, ఆంధ్ర ఫార్మస్యూటికల్ వర్క్సు వాటాదారులకు

ఆంధ్ర ఫార్మస్యూటికల్ వర్క్సు

మునూరు యేడు సంవత్సరముల క్రిందట రెండులక్షల రూపాయల మూలధనముతో స్థాపింపబడి, అందరు అభిలషించునంత జయప్రదముగా కాకున్నను, మొత్తముమీద బాగుగనే పనిచేయుచున్నది. కంపెనీ స్థాపించినది లగాయతు సి. ఎస్. మూర్తిగారు మేనేజింగు డైరెక్టరుగా వుంటున్నారు. ఇపుడు కంపెనీ డైరెక్టర్లు మేనేజింగు యేజన్సీని మెకలెక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌వారి పరము చేయుటకు తీర్మానించినట్లు తెలియుచున్నది. మెకలెక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రు 384/- ల మూలధనముతో 18-10-43 తేదీన స్థాపింపబడినది. ఆంధ్ర ఫార్మస్యూటికల్ వర్క్సు డైరెక్టర్లపై తీర్మానమును ఆమోదించుటకు ఒక యెక్స్ట్రార్డినరీ జనరల్ బాడీ మీటింగును జరుపబోవుచున్నట్లు తెలిసినది. జనరల్ బాడీలో సదరు తీర్మానము ఆమోదింపబడునట్లు చేయుటకు మీటింగులో వోటుచేయుటకు ప్రస్తుతపు మేనేజింగు డైరెక్టరుగారు పెక్కుమంది వాటాదారులనుండి ప్రాక్సీలు సేకరించినట్లు నాకు తెలియవచ్చినది. రెండులక్షల మూలధనముతో స్థాపించిన పెద్ద సంస్థను రెండు సెలలక్రిందట రు 384/- ల మూలధనముతో స్థాపించిన ఒక కంపెనీపరం చేయ తీర్మానించుట సంతాపకరమైన విషయము. అట్లు చేయుటవల్ల అక్రమలాభము పొందుటకు అవకాశం కలుగును. ఇపుడున్న స్థితిలో, కంపెనీ బాగుగనే పనిచేయుచున్నది. జాగ్రతగా నిర్వహించుచో, మెందటితరగతి సంస్థగా చేయవచ్చును.

కాబట్టి 19 వ తేదీన జనరల్ బాడీ మీటింగుకు హాజరై సదరు తీర్మానము ఆమోదింపబడకుండునట్లు చేయవలసినదిగా వాటాదారు లందరిని ప్రార్థించుచున్నాను.

ఇదివరకే ప్రాక్సీలు యిచ్చిన వాటాదారులుగూడ దయచేసి మీటింగుకు హాజరై యథార్థవిషయములను స్వయముగా తెలిసికొని వోటు చేయవలసినదిగా కోరుచున్నాను.

సి. వి. రెడ్డి, బి. ఏ.,
వాటాదారు.

ప్రకటన

మంగళగిరిలో మా ఆంధ్ర దిన, వచిత్రవార, భారతీపత్రికలను వారి స్వంత బాధ్యత పై అమ్ముటకు శ్రీ వి. సీతారామయ్య గారిస్థానే శ్రీ చి. నారాయణగారిని మా న్యూస్‌పెండరుగా 16-12-43 నుండి నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

గంటల పంచాంగం

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ షష్ఠి 1943 సం॥ డిసంబరు 18 శనివారం

శ॥ వ ఉ 7-47 పూర్వ పూర్తి వర్జ్యం వు 3-21 ల 5-7 కు.

బ॥ సప్తమి డిసంబరు 19 ఆదివారం

ఆ॥ స ఉ 9 51 పూర్వ ఉ 8 58 వర్జ్యం వు 4-51 ల 6-36 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ షష్ఠి
శుక్రవారము

విపరీతదృష్టి

శ్రీమతి కస్తూరిబాయి గాంధి విడుదలను గురించి తొలి నాడు ప్రభువులసభలో ఇండియా సహాయ కార్యదర్శి మన్‌స్టర్ ప్రభువు నోట వెలువడి, మరునాడు కామన్సులో ఎమెరీగారిచే పునశ్చరణ చేయబడిన సమాధానం బ్రిటిషు డైహార్డు తత్వానికి నర్వాత్మనా అనుగతమైందే గాని భిన్నంకాదు. అండమానుదీవులను భూతలస్వర్గమని వర్ణించిన భారత ప్రభుత్వపు మాజీ హోం మెంబరు సర్ హెన్రీ క్రెయిగ్‌గారి ప్రకటన ఈ తెగకు చెందిందే. జవహర్‌లాల్ నెహ్రూ చెఱసాలలో సమస్త సదుపాయాలతో సుఖంగా కాలం వెళ్లబుచ్చుతున్నా డని ఎమెరీగా రిదివరకు చెప్పిన జవాబు కూడా ఈ శ్రేణిలోదే. కాబట్టి, శ్రీ కస్తూరిబాయిగారి విడుదల విషయమై మన్‌స్టర్, ఎమెరీల సమాధానాలు భారతీయుల కేమంత ఆశ్చర్యం కలిగించవు. కాని, బ్రిటిషు డైహార్డు తత్వం ఇప్పటికిగూడా వీరిలో ఎంతపేరుకుపోయివుందో, ఈ సమాధానాలలో ప్రదర్శించబడిన విపరీత చిత్తవృత్తి బ్రిటిషు భారత దేశాల భవిష్యత్సంబంధానికి ఎంతటి అనర్థదాయకమో మతిమంతులు గ్రహించ లేకపోరు.

శ్రీ కస్తూరిబాయిగారు హృద్రోగంచేత బాధపడుతున్న విషయం మన్‌స్టర్ ప్రభువు గాని, ఎమెరీగారు గానీ కాదనలేదు. కొంతకాలంగా వారి రుగ్మతకు లోనై వుంటున్నారనీ, అనారోగ్యం కారణంగా భారత ప్రభుత్వంవారిదివర కొకమారు కస్తూరిబాయిగారిని విడుదల చేయటానికి యోచించారనీ, కాని హృద్రోగ చికిత్సలో నిపుణులైనవారొకరు అక్కడే (అనగా నిర్బంధంలోనే) అందుబాటులో వుండటంచేత కస్తూరిబాయిగారు విడుదలై బయట వుండే దానికంటే, ఖైదీగా నిర్బంధంలో వుండటమే క్షేమకర మని భారత ప్రభుత్వంవారి నిశ్చితాభిప్రాయంగా ఎమెరీ, మన్‌స్టరు లిరువురూ వాక్రుచ్చారు. కస్తూరిబాయిగారి చికిత్సకోసం నిపుణులైన హృద్రోగ వైద్యుల సేవలను అందుబాటులో వుంచినందుకు ప్రభుత్వంవారిని అభినందించవలసిందే. కాని, కస్తూరిబాయిగారి ఆరోగ్యాభివృద్ధికి విడుదలకంటె, నిర్బంధమే అనుకూలమైన దని నిర్ణయించటంలో ప్రభుత్వంవారి నైపుణ్యం ప్రశంసించలేము. అంతేగాక, నిర్బంధమే మేలో, విడుదలే హితకరమో నిర్ణయించుకోవలసింది నిర్బంధంలో వున్న వ్యక్తిగాని, వారికి సంబంధించిన బంధు మిత్రులుగాని. ప్రభుత్వంవారీవిషయమై శ్రీ కస్తూరిబాయిగారి అభిప్రాయానుసారం, లేదా వారి ఆప్తవర్గంయొక్క అభీష్టం ప్రకారం ప్రవర్తించారనటానికి ఏ మాత్రమూ ఆధారం కనిపించదు. ప్రభువులసభలో మన్‌స్టర్ ప్రభువు చెప్పిన పాఠాన్నే కామన్సులో ఎమెరీ కంఠగతం చేసి వొప్పగించినతరువాత, 'నిర్బంధంలోవుండటమో విడుదల గావటమో నిర్ణయించుకునే అవకాశం కస్తూరిబాయిగారికి కలుగజేశారా?' అని సోరస్సేన్‌గారు ఎమెరీని నిలవదీసి అడిగినప్పుడు సూటిగా సమాధానం చెప్పకుండా, 'విడుదల విషయం యోచించబడ్డదనీ, బంధువులను చూడటానికి అనుమతింపబడిందనీ చెప్పి ఎమెరీగారు తప్పుకున్నారు. ఇందువల్ల తమ ఆరోగ్యాభివృద్ధికి విడుదలకంటె, నిర్బంధమే హితకరమని కస్తూరిబాయిగారు గాని, వారి ఆప్తవర్గంగాని ప్రభుత్వంవారికి తెలియచెయ్యలేదని స్పష్టపడుతున్నది. ఐతే మరి, ప్రభుత్వంవారు తమంతతాము ఈ నిర్ణయానికి రావటానికి కారణం ఏమైవుంటుంది? కస్తూరిబాయిగారి విడుదలవల్ల అరిభీకరంగా పరిరక్షితమైన భారత దేశశాంతికి భంగంకలుగుతుందనా! లేక, నిర్బంధంలోనుంచి విడుదల చేసినట్లయితే శ్రీ కస్తూరిబాయిగారికి ప్రస్తుతం లభిస్తున్నటువంటి నిపుణమైన వైద్య సహాయం లభించదనా? మొదటి కారణమైతే ప్రభుత్వంవారు దాచరికం లేకుండా తమ అభిప్రాయాన్ని వెల్లడించి వుండవలసింది. రెండవ కారణమే అయితే ప్రభుత్వంవారి వుద్దేశం సదుద్దేశం కావచ్చునేమోగాని, వివేకవంతమాత్రం కాదు. దీనినిబట్టి, అన్యథా కస్తూరిబాయిగారి విడుదల అభిలషణీయమైనప్పటికీ, నిపుణమైన వైద్య సహాయంనిమిత్తమే వారిని నిర్బంధంలో వుంచారని భావించటానికి అవకాశ మిస్తున్నది. ఇంతకంటె ప్రభుత్వంవారు సరసంగానూ, ఉదారంగానూ ప్రవర్తించదలచినట్లయితే శ్రీ కస్తూరిబాయిగారిని విడుదలచేసి, ప్రస్తుతం నిర్బంధంలో వారికి లభిస్తూ వున్న వైద్య సహాయాన్ని అనంతరంకూడా అందజేయటం సర్వవిధాలా ఉత్తమం కాదా?

అనారోగ్యకారణం చొప్పున ఫాసిస్టు నాయకుడైన సర్ ఆస్వాల్డ్ మాస్లీని ప్రజాభీష్టానికి విరుద్ధంగా విడిచిపుచ్చటానికి తలపడిన బ్రిటిషు ప్రభుత్వం భారత నిర్బంధితుల విషయంలో ఇంత అనుదాత్తంగా ప్రవర్తించడంలో గల తారతమ్యాన్ని భారత ప్రజలు గుర్తించకపోరు.

ఒరిస్సాకు లక్ష రూపాయలు

వైస్రాయిగారి దానం

కటకం, డిశంబరు 16:—

వైస్రాయి వారి వెలుంప్రభువు ఒరిస్సా విపత్తిపోయినపిదప, ఒరిస్సా గవర్నరుగారికి సందేశమంపుచు, బాలసూరు గంజాంజిల్లాలందు బెంగాలంత దారుణంగా కాకున్నా చాల ఎక్కువ కరువుగనున్నదనియు, దాని బాధతగ్గించి యికముందిట్టిది రాకుండ ఉద్యోగులు ఉద్యోగేతరులు కలసి బాగా పనిచేయాలనియు తెలిపిరి. కరువువలన అనాథలయిన బాలబాలికలకు ఆశ్రయములు కట్టించుటకు తమ కరువు నిధినుండి ఒక లక్ష రూపాయలు ఒరిస్సా గవర్నరుగారికి కిస్తిమని చెప్పిరి.

నీపరు వలయంలో రష్యను పురోగమనం

స్మిలా రష్యను వశము కానున్నది

మాస్కో, డిశంబరు 16:—

నీపరునదీవలయంలో కీవు వంపు వద్ద చెర్కాసీకి పైరృతిగా 16 మైళ్లదూరంలో స్మిలా అనే ముఖ్యమైన రైల్వేజంక్షనొకటి కలదు. ఈ నీపరువలయంప్రాంతంలోని జర్మనుసేనల రహదారులకు ఇది మంచి అయువుపట్టుగాఉంది. చెర్కాసీని రష్యను సేనలు ఆక్రమించి అక్కడినుంచి వేగంగా ముందుకు నడచి స్మిలావైపుకు పోతున్నవి. రష్యనులు స్మిలా సరిహద్దులకు చేరిరి. ఉత్తరము వైపునుండియు తూర్పువైపునుండియు రష్యనులు ఆ పట్టణమును ఆవరిస్తున్నారు. దక్షిణము వైపునుంచి కూడా రష్యనులు ముందుకు పోయి ఆరైలుమార్గముమీద స్మిలాకున్నూ, దక్షిణమునున్న యితర ప్రాంతానికిన్నీ సంబంధం లేకుండా భేదిస్తున్నారు. ఈ విధంగా అరికట్టబడుచున్న స్మిలావద్దకు జర్మనులు ఒడెస్సాలో నిలవయుంచిన తమ రుమేనియను సేనలనుకూడా తీసికొని వస్తున్నారు.

చెర్కాసీకంచి క్రిమెంచెర్గువరకు విస్తరించియున్న నీపరునది పడమటియొడ్డునచేరిన రష్యనుసేన యావత్తు కలిసికొని ఏకమైనది. స్మిలాకు 50 మైళ్లు దక్షిణంగా ఉన్న క్రిమోగ్రాదుమీదకుకూడా రష్యనుసేన దండెత్తిపోతున్నది. టాస్మిను నదికిన్ని నీపరునదికిన్ని మధ్యనున్నప్రాంతంలో జర్మనుసేన లేకుండా రూపుమాపబడును. ఈ విధంగా నీపరు నది మధ్య ప్రాంతంలో నీపరు నది దిగువ భాగంలో జర్మనులను నిశ్శేషంగా తొలగించుటకు చెర్కాసీనుండి దక్షిణంగా రష్యనుసేన సాగించినదండయాత్ర దివ్యంగా అక్కరకు రాగలదు. రష్యాలో నీరుగడ్డకట్టుట ప్రారంభించింది, మాస్కోనది ఘనీభవించింది.

మాలినుకు దక్షిణంగానూ రాడోమిసిల్‌కు యీశాన్యంగానూ రష్యనుసేనలు చాలా గ్రామాలను పట్టుకొన్నవి.

రష్యా మధ్యరంగంలోని క్రిచేవుకు పడమరగా నున్న జర్మను సైనిక శ్రేణిని రష్యనులు కొన్నిచోట్ల భేదింప గల్గిరని జర్మను ప్రభుత్వం నేటిరాత్రి జర్మనురేడియోలో ప్రకటించింది.

డిసెంబరు 15వ తేదీని అన్నిరంగాల్లో జర్మనుల తాలూకు 37 టాంకులు 100 విమానాలు నాశన మైనవి.

రష్యామిలిటరిట్రిబ్యూనలువిచారణ

మాస్కో, డిసెంబరు 16:—

ఖార్కోవ్‌లో అత్యాచారాలు జరిపిన వారి విచారణ ఆరంభమైనది. నాల్గవ యూక్రేన్‌రంగం మిలిటరీ ట్రిబ్యునల్ ఎదుట కేసులు దాఖలైనవి. రష్యన్ సైనికులు ఆఫీసర్లు కార్మికులు వందలకొలదిమంది కోర్టు భవనంలో క్రిక్కిరిసినారు. వారిలో చాలమందికి వొంటిన జర్మనుల హింసాకాండ ఫలితమైన గురుతులు కనుపిస్తున్నవి.

ఈ అత్యాచారులకాలం నేటికి సమీపించిందని మాస్కో రేడియోలో ప్రకటించారు. ప్రాసిక్యూషన్ పత్రాన్ని జర్మను భాషలో అనువదించి ముద్దాయిలకు కోర్టులో వినిపించినారు. ముద్దాయి లందరు 'దోషులు' అని ప్రకటించిరి.

ఓర్టోనాలో అగ్నిజ్వాలలు

బెర్రాడీ మిత్రసేనల వశమైనది

ఆల్జీర్సు, డిశంబరు 16:—

ఓర్సోగ్నా అను పట్టణమున్నూ గ్వార్డియాగ్లీ అను పట్టణమున్నూ, మిత్రసేనలకు వశముకానున్నవి. బ్రిటిషు అష్టమసైన్యం ఓర్టోనా-ఓర్సోగ్నా-గార్డియాగ్లీ అను పట్టణములమీదుగా పోయే రస్తాను కొన్నిచోట్ల భేదింపగల్గినది.

ఓర్టోనా పట్టణం తగులబడిపోవుచున్నదనియు, అది మిత్రసేనలకు త్వరలోనే వశం కాగలదనియు బాలీ రేడియో ప్రకటించింది.

ఓర్టోనాకు దక్షిణంగా 2 మైళ్లలోనున్న బెర్రాడీ అను గ్రామంమీదకు కెనడా సేన ఆకస్మికంగా దండెత్తిపోయి ఆపట్టణమును పట్టుకొనెను.

రష్యాలో ఎన్నికలవాయిదా

లండను, డిశంబరు 17:—

రష్యాలో సోవియటు ప్రధానసభకు ఎన్నికలు 1944 డిశంబరువరకు వాయిదా వేసి, అంతవరకు ఇప్పటిసభయే అధికారము కలిగియుండులాగున కాలినిన్ అధ్యక్షుడు ఒక ఉత్తరవును సంతకంచేసినట్లు మాస్కో రేడియో యీదినం రాత్రి తెలిపెను.

ఒక హైస్కూలులో నాటుబాంబు

సూరత్, డిసెంబరు 16:—

బ్రోచ్ యందలి ఆర్. యస్. దళాల్ హైస్కూలు గదిలో ఒక నాటుబాంబు అగపడెనని బ్రోచ్ నుండి సమాచారం తెలిసెను.

కాంగ్రెసు ఉద్దేశాల ననుసరించిన సభలు

మదరాసులో నిషేధించబడినవి

మదరాసు, డిశంబరు 16:—

మదరాసు పోలీసుకమిషనరుగారు, రాష్ట్రప్రభుత్వంవారు తమకిచ్చిన అధికారము ననుసరించి, ఇండియా డిఫెన్సురూలన్స 56 ప్రకారం, "భారత జాతీయమహాసభ(కాంగ్రెసు) ఉద్దేశాలను పెంపొందించుటకు వారి శాసనోల్లంఘన కార్యక్రమం అనుసరించుటకు సభలుగాని ఉత్సవాలుగాని మదరాసులో జరుపరా"దని నిషేధించిరి.

మలబారు కలక్టరుగూడ కాలికటులో గ్రామసేవాసంఘ, సేవనలు స్టూడెంట్సు ఆర్డనెన్సు తరపున బహిరంగసభలు జరుపరాదని నిషేధించిరి.

ఉత్తరార్కాడు సభనిషేధం

వేలూరు, డిశంబరు 16:—

డిశంబరు 17 వ తేదీన వేలూరులో జరుగవలసియున్న జిల్లా మద్యనిషేధ మహాసభను జరుపుటకు జిల్లాకలక్టరు అనుమతించలేదు. ఈ సభ సి. రాజగోపాలాచారిగారు ప్రారంభించవలసియుండెను.

సి. రాజగోపాలాచారిగారు వేలూరు సభ నిషేధింపబడినందున అక్కడికి పోవుట మానుకొనిరి.

రాష్ట్రీయ రాజకీయ సభ జరిపిన నేరం

మదరాసు, డిశంబరు 17:—

డిశంబరు 3 వ తేదీన సముద్రతీరమున చెన్నరాష్ట్రీయ రాజకీయసభ జరిపిన నేరానికై అరెస్టు అయి విచారణజరుగక మిగిలి, శ్రీ కె. జి. నంబియారు కేసును రాజధాని అయిదవ మేజిస్ట్రేటు శ్రీ యం. కుమరయ్యగారు నేడు విచారణకు తీసుకొనిరి. మదరాసు నగరంలో సభలు జరుపరాదను పోలీసు కమిషనరు నిషేధాజ్ఞను అతిక్రమించెనని నగరపోలీసు చట్టంక్రిందను అక్రమకార్యము చేసినందుకును నిషిద్ధ కరపత్రమును ఉంచుకొని ఉన్న నేరాలకును దేశరక్షణ నిబంధనలక్రింద మేజిస్ట్రేటు ఛార్జిపెట్టెను. సభలు జరుపరాదనే విషయం తనకు తెలియదనియు తాను కాంగ్రెసుసభ్యుడు కాదనియు తెలిపి తాను నిందితుడు కాదని ముద్దాయి చెప్పెను. మేజిస్ట్రేటు కేసును రేపటికి వాయిదా వేసెను.

సర్ విజయాకు కార్పొరేషను సన్మానము

సర్ విజయాగారు, ఆంధ్రమహాసభాధ్యక్షులు మదరాసునకు వచ్చునపుడు కార్పొరేషనువారు సన్మానపత్ర మొసంగవలెనని నిన్న సాయంకాలం కార్పొరేషను ప్రత్యేక సభయందు తీర్మానించబడెను. పి. ఎస్. భావ్యంచెట్టిగారు మరి 12 మంది సంతకములుచేసి కోరినందున యీ ప్రత్యేక సభ జరిగెను. తీర్మానమును కె. వెంకటస్వామి నాయుడుగారు ప్రతిపాదించగ సి. సుబ్రహ్మణ్యంచెట్టిగారు బలపరచిరి.

ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు గారు సర్ విజయగారిని ఆంధ్రసభాధ్యక్షులుగ సన్మానించెదరా, లేక భారతీయ ప్రముఖుడని సన్మానింతురా యని ప్రశ్నించిరి.

ప్రతిపాదకులు యెట్టి ఉపన్యాసం చేయనందున, సుబ్రహ్మణ్యయ్యరుగారు యిపుడెట్టి చర్చల కవకాశ మివ్వరాదని సూచించిరి. మేయరు దుంపు కంగీకరించి ఓటునకు పెట్టగా తీర్మాన మంగీకరించబడెను.

ఇందుకు ఖర్చు రు. 200 లు అంగీకరించబడెను. సన్మానపత్రము వ్రాయుటకు ఒక ఉపసంఘం నియమింపబడెను. సభ అంతట ముగిసెను.

ఒరిస్సా గవర్నరును డిశం 21 వ తేదీని మాస్కారు

విజయనగరం, డిసెంబరు 17:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు విజయనగరం మహారాజకుమార్ సర్ విజయా ఎమ్. ఎల్. ఏ. గారు యీక్రింది ప్రకటన నావిస్తున్నారు. బరంపురం ఆంధ్రులకోరికపై ఒరిస్సా ప్రజలయిబ్బందులను తెలియపరచటానికి డిశంబరు 21 వ తేదీ నాడు సంప్రదింపునకు అవకాశ మివ్వాలని కోరుతూ నేను ఒరిస్సా గవర్నరునును, ప్రధానికిని తంతివార్తలు పంపితిని. అందుకు గవర్నరుగారుమాత్రం అంగీకరించిరి. కాని ప్రధాని పర్లాకిమిడి మహారాజుగారు తాను ఊరిలో యుండనట్లు తెలిపిరి.

నేను శ్రీకాకుళమును డిశంబరు 20 వ తేదీ వదిలి డిశంబరు 21 వ తేదీని గవర్నరుగారిని సందర్శిస్తాను. తరువాత మరుసటిరోజున కలకత్తాలో బి. యస్. రైల్వే. ఏజెంటు పిట్జర్లాండుగారితో ఖరగ్పూరులోని ఆంధ్ర పనివారల విషయమై సంప్రదింతును.

"ఆంధ్ర విజ్ఞాన సమితి"

పై సమితియందు శనివారం 18-11-43 వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు "ప్రేమ ప్రణయము" పై చర్చ జరుగును. శ్రీ జంపన లక్ష్మణస్వామిగారు చర్చ ప్రారంభింతురు. శ్రీ కె. సత్యనారాయణగారు అధ్యక్షత వహింతురు.

మునిసిపాలిటీలందు రేషనింగు

లోటుజిల్లాలలో వెంటనే ప్రారంభమగును

డెల్టాలలో ఫిబ్రవరినుండి

మదరాసు, డిసెంబరు 17:—

బియ్యం రేషనింగు వెంటనే యీ దిగువ జిల్లాలలో అమలుజరుపుటకు యేర్పాటులు జరుగుచున్నవి. ఈ పూర్వలలోని రేషనింగు ఉద్యోగులు ప్రస్తుతం మదరాసులో శిక్షణ పొందుచున్నారు. వీరి శిక్షణ పూర్తికాగానే ఆవూర్లకు పోయి బియ్యం రేషనింగు ప్రారంభింతురు:- అనకాపల్లి, భీమునిపట్నం, శ్రీకాకుళం, కర్నూలు, నంద్యాల, ఆదోని, బళ్లారి, హాస్పేట, అనంతపురం, గుంటూరు, తాడిపత్రి, చిత్తూరు, తిరుపతి, ఉత్తరార్కాడు జిల్లాలో 6, రామ్నాడులో 5, తిన్నవెల్లి 2, మలబారు 2, మధురలో 6, దక్షిణకనరాలో 1 వూరులందు.

1944 ఫిబ్రవరి 15 నుండి బియ్యం రేషనింగు ఈదిగువ స్థలములందు అమలు జరుపుటకు అధికారులు యేర్పాటు చేయుచున్నారు:—

కాకినాడ, పెద్దాపురం, రాజమండ్రి, ఏలూరు, పాలకొల్లు, మసిలీపట్నం, బెజవాడ, గుడివాడ, గుంటూరు, నర్సరావుపేట, ఒంగోలు, తెనాలి, నెల్లూరు.

నెలకు మించి సరకుంచరాదు

అవసరవస్తు సంగ్రహ నిరోధ శాసనం (1943)లోని 3 వ నిబంధన ప్రకారం ఎవ్వరును తమవద్ద "మామూలు పరిమితి" కన్న ఎక్కువ అత్యవసర వస్తువులుంచుకోరాదని గలదు "మామూలు పరిమితి" అనగా ఒక నెలకు సరిపోవునిలవఅని 2(2) నిబంధనలో నిర్వచింపబడియున్నది. కావున వస్తువులు వాడుక నేవారు తమవద్ద రేషనుకార్డు లేక దినుసుపెట్టెలు ఉన్నప్పటికి గూడ, ఒక నెలకు సరిపోవు సరకుండినచో రేషనులు కొనగూడదని అధికారులు ప్రకటించుచున్నారు.

పింఛనుదారులకు అలవెన్సు

తక్కువ పింఛనులు గలవారికి, యుద్ధసమయమున ధరలు పెరిగినందున ప్రభుత్వమువారు కొంచెంగా పింఛను ఎక్కువ చేయనిశ్చయించిరి.

రూ 20 లోపు పింఛను గైకొనుచున్నవారికి నెలకు రూ 3, రూ 40 లోపు వారికి రూ 4, అదనంగా గడచిన నవంబరు 1 తేదీనుండి 1 ఏడాదివరకు యివ్వనిశ్చయించిరి. రూ 40 నుండి 44 మధ్య పింఛనుగలవారికి పూర్తిగ 44 ఇవ్వగబడును.

రాకపోకలు

రిజిస్ట్రేషను ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ హెచ్. కృష్ణమూర్తిగారు నిన్న నెల్లూరుకు వెళ్లి రాత్రికి తిరిగివచ్చిరి.

పి. డబ్ల్యు. డి. చీఫ్ ఇంజనీరు టి. ఐ. యస్. మాకేగారు నాగపూరునుండి నిన్న సాయంత్రం మదరాసుకు తిరిగివచ్చిరి. లెఫ్ట్॥ జి. యస్. గిల్ గారు కారాగృహముల ఇన్‌స్పెక్టరు జనరలు నిన్నరాత్రి తంజావూరుకు వెళ్లిరి.

కొత్త పంచాయతీబోర్డు

నెల్లూరుజిల్లాలో గూడూరుతాలూకాయందు చింతవరం గ్రామమునందు 8 సరు సభ్యులతో ఒకపంచాయతీబోర్డు ఏర్పరుచుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

ఆ జిల్లాలోనే ఒజిలి పంచాయతీ బోర్డును మరొక ఆరునెలలవరకు రద్దుచేసి స్పెషలుఆఫీసరు నుంచిరి.

అనంతపురంజిల్లాలో బడగలి పంచాయతీ బోర్డును ప్రభుత్వంవారు రద్దుచేసిరి.

ఆర్. విరువాసను తూ. గోదావరి తాలూకాలు ఉత్తరార్కాటు డిస్ట్రికలెక్టరుగ నియమించబడిరి.

అనంతపురం జిల్లానుండి వెలుపలకు అనుమతిలేనిది పశువులనుగాని, బొగ్గులు కర్రలు, గోధుమలు తౌడుగాని ఎగుమతిచేయరాదని కలెక్టరు ప్రకటించెను.

మదరాసు వస్త్రవ్యాపారస్తుల కంట్రోలు ఉత్తరువు ప్రకారం ప్రతినెల 10 తేదీలోగా అంతకుముందు నెలయొక్క లెక్కలను అధికారులకు తెలియచేయాలని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

డిశంబరు 27 వ తేదీ పబ్లికు సెలవుదినంగా ప్రభుత్వంవారు ప్రకటించిరి.

సైకిల్సు, వాటి భాగాల గరిష్టధరలను ఇండియా ప్రభుత్వంవారు నిర్ణయించిరి. ఆధరలు త్వరలో ప్రకటించబడును. అదివరకున్న సరకు అసలు ఖరీదుపై సగం ఎక్కువ వేసి అమ్ముకొనుట కనుమతించిరని తెలియుచున్నది.

ఉద్యోగుల మార్పు

తామసు ధైర్యముగారు, ఇండస్ట్రియలు ఇంజనీరు పింఛను గైకొనుటకుముందు 4 నెలల సెలవొసంగబడిరి.

నెల్లూరు మునిసిపలుసంఘ సభ్యులుగ రా. సా. ఆర్. సుబ్బయ్యనాయుడుగారిని ప్రభుత్వంవారు నియమించిరి.

కె. ఎస్. ఇస్లాముగారు కడప డిస్ట్రికలక్టరుగ నియమింపబడిరి. అక్కడున్న మ. అమీరాలిగారు సీలంకి బదిలీచేయబడిరి.

తుంగభద్రప్రాజక్టు

మైసూరు ప్రభుత్వం యింకా సంప్రదించు చున్నది

బెంగుళూరు, డిశంబరు 15:—

తుంగభద్రనది నీటివిభజనగూర్చి యింకను మదరాసు మైసూరుప్రభుత్వములకు ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచున్నవని మహామ్మదు ఇమాముగారు, పబ్లికువర్కు మంత్రి నేడు శాసనసభలో ప్రశ్నలకు బదులుచెప్పుచు నుడివిరి.

హైదరాబాదు మదరాసు ప్రభుత్వముల మధ్య ఎటువంటి ఒడంబడిక కుదిరిందో తాను చెప్పలేనుగాని, నదిపై ఆ రెండుప్రభుత్వాలు కలసి ఒక రిజర్వాయరు కట్టుట కొక సూచన యుండెననిరి.

మదరాసు హైదరాబాదు ప్రభుత్వములు ఆ రిజర్వాయరును త్వరలో నిర్మింపనున్నారు కావున, తుంగభద్రనీరు ఉపయోగార్థం మైసూరు ప్రభుత్వంవారు తలపెట్టిన స్కీములన్ని త్వరగా అమలు జరుగునట్లు చేయుదురా యని అడుగ, ఆట్లే చేయుదుమని ఇమాంగారనిరి.

బెంగాలులో క్షామం మూలమున చావులు

అమెరికాగారు తెలిపిన వివరాలు

వెస్టుమినిస్టరు, డిసెంబరు 18:—

క్షామం మూలమున బెంగాలాంతటిలో మరణించినవారి సంఖ్యలు తెలియలేదనియు కాని కలకత్తాలో మాత్రం ఆగస్టు 16 నుండి డిశంబరు 11 వ తేదీ మధ్యకాలంలో లెక్కలు యీ దినపరీతిగా నుండెననియు, యీ దినం కామన్సుసభలో ఇండియా కార్యదర్శి అమెరికాగారు ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరముగా తెలిపిరి. 16285 క్షుద్బాధులు ఆసుపత్రులలో చేరిరి. అట్టివారిలో 6136 మంది మరణించిరి. ఈ లెక్కలు గాక ఆగస్టు 1 వ తేదీనుండి డిశంబరు 11 వ తేదీ మధ్యకాలంలో పోలీసులుగాని ఆనధికారసహాయ్య సంఘాలుగాని అంత్యక్రియలు జరిపిన శవాలసంఖ్య 9216 అని తెలిపిరి. కాని యీ మొత్తంలో వేరే కారణాలవల్ల చనిపోయిన వారి కొన్నిసంఖ్యలు చేరియుండవచ్చును.

బెంగాలు రాష్ట్రమంతటిలో జూను 22 నుండి నవంబరు 18 వరకు కలరా వ్యాధివల్ల మరణించినవారి మొత్తం 77938.

కలకత్తాలో నిన్నటి చావులసంఖ్య

కలకత్తా, డిశంబరు 16:—

కలకత్తా ఆసుపత్రులలో నిన్న 21 మంది నిరుపేదలగు రోగులు చనిపోయిరి. కొత్తగా 28 మంది చేరిరి. 14 మంది వదిలి వేయబడిరి.

క్షామబాధ ఎక్కువగ నుండే ప్రాంతాలలో 212 కొత్త ఆసుపత్రులు ప్రారంభింపబడెననియు 8520 మంది రోగులకు తావుకలదనియు, ఈ ఆసుపత్రులన్నిటికి మందుసామగ్రి ఆయుధపరికరాలు సైనికాధికారుల ద్వారా సప్లయి అగుచున్నదనియు ఒక ప్రభుత్వ ప్రకటన త



ఒక డార్జిలింగ్ ఎస్టేటులో భద్రముగా బిగించబడిన పెట్టెలు బలమైన పొట్టి గుర్రములపై నెక్కించబడి సమీపమందలి రైలుస్టేషనుకు కొనిపోబడుచున్నవి.

ఫ్యాక్టరీకి వీడ్కోలు

వాడ్పుట, చుట్టుట, పులియుట, ఆరబెట్టుట, జల్లెడపట్టుట, విభజించుట, ఈ అరు ఫ్యాక్టరీ దశలు గడచిన పిమ్మట తేయాకు బ్లెండింగ్ ఫ్యాక్టరీ చేరుటకు సిద్ధముగా నుండును.

సుపరిచితమైన పెట్టెలలో నింపుటకు పూర్వము తేయాకును కడసారి మరియొక మారు త్యజించుగా నారబెట్టి ఆఖరు దశలో దానియందు చేరియుండగల తడిని పోగొట్టుదురు.

బ్లెండింగ్, ప్యాకింగ్ చేయు కేంద్రము చేరిన పెనుక వాసనకును, తాజాదనమునకును ఖ్యాతిగన్న బ్రూక్ బ్రాండ్ తేయాకు రసములను ప్రత్యేక నిపుణులు పాళ్లు కలుపుటకు సిద్ధముగా నుందురు.

బ్రూక్ బాండ్

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

... "సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణ గలవారందరికి అనిసంవత్సరాల నుండి అత్యంత ప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

3 అణాలకు 10

WILLS'S
SCISSORS CIGARETTES

5/144

భారత నాగరికత - దాని విశిష్టత

తెలుగు అకెడెమిలో సర్ రాధాకృష్ణన్‌గారి ప్రసంగం

(మా విలేఖరుల వద్దనుండి)

హైదరాబాదు, డిశంబరు 15:— నిన్న సాయంత్రం పబ్లిక్ గార్డెన్సులో నున్న ప్రభుత్వపుర మందిరములో హైదరాబాదు తెలుగు ఎకాడమీ ప్రారంభోత్సవమును నిజాం ప్రభుత్వ విద్యాశాఖామంత్రులగు నవాబు మెహిది యార్జంగ్ బహదూర్ వారు జరిపిరి. వారు తమ యధీనములో నున్న ధనమునుండి రు 2000/- రెండు వేల రూపాయల ఎకాడమీకి విరాళముగా నిచ్చిరి.

శ్రీ గులాం మహమ్మదు ఖాను గారు సర్ రాధాకృష్ణన్ గారిని అధ్యక్షతకు వహింప ప్రతిపాదించిరి. శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు స్వాగతోపన్యాసమును ఇంగ్లీషుభాషలో చదివిరి. శ్రీ కౌసింఖాన్‌గారు ఎకాడెమీ రిపోర్టు చదివి వినిపించిన తరువాత శ్రీ వల్లూరి సూర్యనారాయణగారు ధర్మశాస్త్రములు - ఆంధ్రులు అను విషయముపై వ్యాసము చదివిరి. వారు అవస్థుడు, తిరుమలిశెట్టి, మాధవాచార్యులు మున్నగువారు చేసిన సేవను తెల్పిరి.

సర్ రాధాకృష్ణన్‌గారి ప్రసంగం

పిమ్మట సర్ రాధాకృష్ణన్‌గారు కరతాళధ్వనులు చెలరేగ సుమారు 45 నిమిషములు నాగరికతా—విజ్ఞానముల గురించి ఉపన్యసించిరి. విజ్ఞానమునకు జాతి మత భేదములు లేవనియు, భారతీయ విజ్ఞానము ధనవంతులకు, రాజులకు అధికృత సొంతగక సర్వసంగ పరిత్యాగులైన మహాత్ములకే గౌరవస్థాన మొసంగినదనియు, అన్ని, స్వాతంత్ర్యముల కంటె ఆత్మ స్వాతంత్ర్యము ముఖ్యమనియు, అట్టి ఆత్మ స్వాతంత్ర్యమునకు జీవనోపాధికి, కవితాకళలకు అడ్డురాకుండునన్నచో రాజు ఎవ్వడైనను భారతీయులకు పెట్టెడివారు శాసనియం చెప్పిరి. నాగరికత శరీరమనియు విజ్ఞానము Cu'ture దాని శాత్మ అనియు, నేటి నాగరికత ఆత్మను విస్మరించినదనిరి. భారతీయుల దాంపత్య జీవనము ఎప్పుడు నిరసింపక గౌరవస్థాన మొసంగిరనియు, స్త్రీ పురుషుని పరత్వము నుండి లేవనెత్తి - క్రిందపడిపోకుండ జూచి నాగరికతా విజ్ఞానముల వలవరచు నట్టి దనిరి. భారతీయ స్త్రీలు తమ దయా సత్య శౌర్యముల కొటపట్టులనియు, ఒక వేళ పురుషుడు తప్పు చేసినను ఓర్పుతో సహించి తన పాతివ్రత్యమును నిలబెట్టుకొనువారనియు, పురుషునితో జాతిని దుర్వేష్టలలో పోటీ! దిగలేదనియు చెప్పిరి.

వందనములతో మొదటిరోజు సమావేశము ముగిసెను.

శ్రీ శొంఠి రామమూర్తిగారికి బందరు మునిసిపాలిటీ సన్మానం

బందరు, డిశంబరు 15:— బందరు మునిసిపల్ కౌన్సిలువారు వైద్యనుగా నైన శ్రీ కె. వి. రమణయ్యబాయుడి గారి అధ్యక్షతను నిన్న సమావేశమై మదరాసు గవర్నరుగారి అడ్వైజరుగా నైన శ్రీ శొంఠి రామమూర్తిపంతులుగారు ఈ పట్టణమునకు 17 వ తేదీ వచ్చు సందర్భమున సన్మానపత్రము నొసగ తీర్మానించిరి.

మునిసిపాలిటీయొక్క 1943-44 సం॥ము యొక్క రివైజుడు బడ్జెటును, 1944-45 సంవత్సరమునకు బడ్జెటు అంచనాలను బడ్జెటు సబు కమిటీవారి సిఫార్సుల ప్రకారము కౌన్సిలువారు ఆమోదించిరి. బడ్జెటులో రోడ్లకు 30 వేల రూపాయలను క్యాటన్ మెంటురోడ్డు రాబర్టసన్ స్కూలువరకు మండి బల్లారి రాజాగారి మేడవరకు సిమెంటు చేయుటకు 15 వేల రూపాయలను మునిసిపల్ ఏరియాలో బీదలకు ఆయుర్వేదము, యునాని వైద్యము చేయు డాక్టర్లకు రూ 500/-ల విరాళము నిచ్చుటకును ఏర్పాటు చేయబడెను.

బడ్జెటును విడదీయ కూడదు

కడప, డిశంబరు 15:— రాయలసీమ మహాసభ కడప బ్రాంచి ఛైర్మెన్‌గారైన శ్రీ సి. ఎల్. నరసింహారెడ్డి, బి. ఎ. బి. ఎల్. గారు కడపజిల్లా ప్రజలు చెన్నరాష్ట్రబడ్జెటును పోరుచేయుటకు సమ్మతింపరనియు, ఇందుకుగాను ఆంధ్రరాష్ట్ర మహాసభవారు గావించు ప్రయత్నములను అంగీకరించుటలేదనియు చెన్నరాష్ట్ర గవర్నరుగారి కార్యదర్శికి తంతి వార్త ఇచ్చి యున్నారు.

శ్రీ॥ శ్రీ॥ కోటా నాగభూషణం గుప్తగారు

బెజవాడ, డిశంబరు 15:— కాంగ్రెసువాది దేశభక్తుడగు శ్రీ కోటా నాగభూషణంగుప్తగారు హఠాత్తుగా హృదయచలనం ఆగుటవల్ల చనిపోయిరి.

హాటరోగస్వామి మోసం కేసు

హైకోర్టు చర్య

చిత్తూరు, డిశంబరు 15:— హాటరోగిస్వామి మోసము చేసినందుకు 2 సంవత్సరముల కఠిన శిక్ష 1000 రూపాయలు జరిమానా విధింపబడిన కేసులో నేరం చాలా ఘోరమయినందున శిక్ష ఏల ఎక్కువ చేయరాదో తెలియగోరుచు హైకోర్టువారు తమకున్న ప్రత్యేక అధికారాల ననుసరించి జైలులో నున్న ముద్దాయికి నోటీసు పంపిరి.

ఇది నూతన సృష్టికాని ప్రళయంకాదు

సారస్వతంలో నవయుగ ప్రారంభం

శ్రీ వెంకట పార్వతీశ్వరకవుల సందేశం

[మా విలేఖరులవద్దనుండి]

రాజమహేంద్రవరం, డిశంబరు 16:— శ్రీ వెంకట పార్వతీశ్వరకవులు సారస్వతంలో నవయుగ ప్రారంభాన్నిగూర్చి మా ప్రతినిధికి ఈ క్రింది అభిప్రాయముల తెలిపిరి:—

దేశమునందు లలితకళారాధకులకు మా జీవితములకును బరస్పరాన బంధ సామరస్యము సంపూర్ణముగ స్థిరపడియున్న కాలమునందే రమణీయకళాసృష్టియు మా పుత్తడి కళారాధకులను నవతరించి యున్నారు అట్టి సామంజస్యము చేజారిన కాలమునందే కవితాలోకమునందు వివిధములగు ఉత్తమ కావ్యరచనలనూ, ఆదర్శపురుషులనూ బయలు దేరియుండిరి. అది యాకాలము—అట్టికాలము మాటి అట్టియవి శోభావహ సంబంధము సడలి విశృంఖల మగుటచే కళలు జారి జీవచైతన్యము స్తబ్ధత్వమును గాంచిన ట్లయినది. ఆ యుగసంధిలో కళాతృష్ణ నశింపలేదు గాని యథోచిత కళారాధనమునకునూ, కళాసృష్టికిని అవకాశము గాన్పింపకుండి పోయినది.

ఆ కళాపిపాసతోడనే, నలబదియేండ్లకుం బూర్వమే నవయుగారంభ మైనది. నవశక్తితో నవజీవనోదయమైనది. వాటినుండియు జీవనోకమునకును, కళాచైతన్య మునకును సమ్మేళన సౌభాగ్యమును గూర్చుకొనుటకు నుత్సాహము వర్ధిల్ల నారంభించినది. ఇట్టి యుత్సాహావేశముంగూర్చి కొందరిది ప్రళయమని భయపడజూచిరి. మరికొందరిది నూతన సృష్టి యని యుబలాటపడజొచ్చిరి.

ఆ భయము ప్రళయము గాదు. ఆ యుబలాటము సృష్టియును గాదు. నిజముగా నది పూర్వయుగ నవయుగ సమ్మేళనము గూర్చు మహోదయమునకు ప్రసవవేదన మాత్రమే. శుభముహూర్తము సమీపించినది. సుధిసంపన్నమగు మహోదయమైనది. భయ సంశయములు వదలిపోయినవి. ఉత్సాహోద్రేకములు శాంతఫలదాయకములగుచున్నవి. అట్టి యమృతఫలముల నారగించుచు నానందించుచు నాంధ్రలోకమంతయు నభిమతార్థ సిద్ధిం గాంచి ధన్య మగుగాత!

క్షామప్రాంతాలలో రాట్న పరిశ్రమ అభివృద్ధికి ఏర్పాట్లు

ధర్మవరము, డిశంబరు 14:— క్షామకేంద్రములలో రాటములపై నూలు వడికించి ఆ విధముగ బీదసాదలకు సుఖజీవనము కలిగించుటకై ప్రయత్నములు జరుపబడుచున్నవి. క్షామ ప్రాంతములలో రాటములపై నూలువడకు పరిశ్రమ యెట్టి స్థితిలో నున్నదో పరిశీలించుటకై కుంటిమద్ది వాస్తవ్యులు, శ్రీ వెంకటాచల మనుమకుడు 15 దినములనుండి యీ తాలూకాకు చేరిన దంపెట్ల తాడిమరి క్షామ కేంద్రముల చుట్టుపట్లనున్న గ్రామములలో పర్యటన మొనర్చిరి. నేటిదినము మా ప్రతినిధి వారితో మాటలాడగ ఆ ప్రాంతములలో రాటపు పరిశ్రమ సజీవముగ నున్నదనియు, ప్రతిగృహ మందు నుగాని యీ యూరి పంటలేదనియు ప్రతిని సమకూర్చుచో రాటములు బాగుగా పనిచేయుననియు వారు అభిప్రాయం తెలిపిరి. ప్రతి గ్రామములోన ఒక్కొక్క యింట నెన్ని రాటములుండు నదియు ఎంతమంది వడకనేర్చినదియు వివరముగ లెక్కలు గైకొనబడినవి. పై రెండు కేంద్రముల సమీప గ్రామములలోనే దాదాపు వేయిరాటము లున్నట్లు తెలిసినది. ఈ విచారణ ఫలితములు అందుకై నియమింపబడిన కమిటీవారికి నివేదింపబడునని యు త్వరలోనే సమగ్రమగు కార్యక్రమం అమలు నందుంచబడునని యు పడిన నూలుతో ఆ ప్రాంతములలోనే బట్టలు నేయింపబడునని యు తెలియుచున్నది.

"భాషా యజ్ఞము"

డా॥ చిలుకూరి నారాయణరావుగారిట్లు వ్రాస్తున్నారు:— అనేకమంది మిత్రులకు నా చిరునామా సరిగా తెలియనందువల్ల, వారు పంపుచున్న సామెతలు, ఆ సందర్భంలో వ్రాయుచున్న జాబులు అశ్రద్ధంగా చేరుచున్నవి. కాబట్టి "ఆత్రేయాశ్రమము" అనంతపురం అని వ్రాస్తే శీఘ్రంగా చేరుతవి. తమకు తెలిసిన సామెతలన్నీ అందరూ పంపవలెనని మరొకసారి ప్రార్థిస్తున్నాను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసంబరు 17:— 1-0 Xo.

సవరను 1-కి	(తోపు ధర)	49-8-0
సవరను 1-కి	(చిల్లర ధర)	49-10-0
పెట్లా బంగారు	(తులం)	71-14-0
గోల్డు మూసా తు 1-కి		70-14-0
సీమ వెండి తులము 100-కి	(రేటు)	115 4-0
వెండి తులం 1-కి		1-2-9

టెండరు నోటీసులు

కర్నూలుజిల్లాబోర్డు, కర్నూలు.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1944-45 సం॥రము కర్నూలు జిల్లాబోర్డులోని ఆయుర్వేదీయ ఔషధాలయములకు కావలసిన మందులు సప్లయి చేయుటకు 1944 జనవరి 5 వ తేదీలోగా టెండర్లు కోరడమైనది. టెండరు డిపాజిటు రు 25/-లున్నూ, మందులమాదిరీలు పంపవలెను.

(సం.) బి. పి. శేషారెడ్డి,
ప్రెసిడెంటు.

ఇందు మూలముగా తెలియజేయునదేమనగా, 1944-45 సంవత్సరమునకు

కృష్ణా జిల్లాబోర్డు పరిపాలన క్రిందనున్న ఆయుర్వేద డిస్పెన్సరీలకు శుద్ధమైన ఆయుర్వేద మందులను సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు కావలెను. అవి చిలకలపూడిలోని జిల్లాబోర్డు ఆఫీసునందు 12-1-44 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడును. టెండర్లు నిర్ణీత ఫారములమీదనే పంపుకొనవలయును. సదరు ఫారమున్నూ, దానికి సంబంధించిన షరతులున్నూ, ఒకరూపాయిని చెల్లించినవారికి సప్లయి చేయబడును. ఇతరవివరములు జిల్లాబోర్డుఆఫీసులో పనిదినములలో తెలిసికొనవచ్చును.

కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసు,
చిలకలపూడి,
13-12-43. } స్పెషల్ ఆఫీసరు.

గొంతునొప్పి

కంఠము పిసుకుచున్నట్లు మిక్కిలి బాధగా నుండును. ఉపేక్షించిన యెడల మోసము కలుగును. దగ్గు, బలహీనత నాశనము చేయుచున్నది. భయంకరమగు శ్వాసకోశ రోగమును పుట్టించుచున్నది ఈ దగ్గును, గొంతెము లిటిల్స్ ఓరియంటల్ బామ్‌తో గొంతుకను రుద్ది, ఫ్లానెల్ గుడ్డ చుట్టుటవలన పోగొట్టుకొనవచ్చును. వీపు, ఎదుర్రొమ్ములమీద మర్దన చేసిన యెడల మంట, నొప్పి పోగొట్టి, ఉచ్ఛ్వాస నిశ్వాసములను సులభముచేయును కావున ఎల్లప్పుడును ఈ అద్భుతమైన ఔషధమును మీ యింటియందుంచుకొనండి. No 2

లిటిల్స్
ఓరియంటల్ బాం

రోజంతా హాయిగా వుండటానికి

మేల్కొనండి.....తొట్టిలో కూర్చుని ఆ పంపు నీటి తుంపరలలో స్నానంచేస్తూ కూని రాగాలు తీయండి. ప్రొద్దున్నే లేచి చేయాలసింది ఇదేగా?

అపుడు

బోస్ఫాటీ - రోజ్
సబ్బు వాడండి

చల్లని దానిమరుగు శరీరానికి ఉత్సాహము కలుగజేయును. మనోహరమైనదాని సువాసన హాయిదనము కలిగించును.

బొంబాయి సోప్ ఫ్యాక్టరీ
స్థాపితం 1904
ఏజంటు: దారా పి. మోస్, 43 బందరు వీధి, జి. టి. మద్రాసు.

TIMES HAVE CHANGED!

రోజులు మారినవి

మునుపటి, నేటి గడియారాలు!

వేళ తెలిసికొనుటకు సుమారు క్రీస్తుపూర్వం 800 ఏండ్లక్రింద సన్‌డయల్ అనే సాధనం ఉపయోగించేవాళ్లు. తరువాత రానురాను యీసాధనాలు ఒక్కొక్కటిగా మరిపోయి, తదనుగుణతానుభవఫలితంగా నేడు నిర్దుష్టమగు "వెస్టు ఎండ్" గడియారముల లోనికి దిగినవి.



మ్యూ రారిబర్. "యి"
నికెల్ సిల్వర్ కేసు ... రు. 62
ఎనర్‌వైర్‌ప్రూఫ్ కేస్ ... " 71
18 క్యా॥ సాలిడ్ గోల్డు ... " 197

గోల్డ్-ఫిల్డ్ రెక్టాంగ్యులర్
18 క్యా॥ సాలిడ్ గోల్డు ... " 304

రవాణాలు సరిగా లేనందున, ప్రకటించిన రకాలన్నీ మేము సప్లయి చేయలేకపోవచ్చును. కాని మీ పట్టణములో వుండి పాత్యమైనంతవరకు అర్హమైన ప్రకారం గడియారాలు పంపబడుచుండును.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి - కలకత్తా.

WEST END WATCH Co
Bombay - Calcutta

పోడిమితో సరియైన
బిడ్డల
ఆహారము

Sunshine గ్లాక్సో

గ్లాక్సోలో పాలుగాని, పంచదారగాని కలప వక్కరలేదు. నీటి నీళ్లలో కలిపిన చాలును. అందులేక యిది మీరు కొనగలిగినట్టి, పోడిమియైన బిడ్డల ఆహారము.

వర్తకులందరివద్ద దొరకును.

సన్‌షైన్ గ్లాక్సో

లివరజన్
లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపైన ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలమునిచ్చుటకు శ్రేష్ఠమయినవిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, ఇ. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయలు వెడలించునట్టివియు అయిన మందులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్ని విధములయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అమోఘ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్
ఫార్మసూటికల్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా.

SPK.24 TG.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో,
114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

అశోకా - వీట్

స్త్రీల జననేంద్రియాలకు అమోఘంగానుండున్నిచ్చు ఈదివ్యౌషధము అమూల్యమైన ఓషధులనే తయారు చేయబడినది. గర్భస్రావం, స్త్రీల గ్రంథుల బలహీనతను పోగొట్టుటలో మిక్కిలి ప్రశస్తమైనది. ఋతువ్యాధులకు బాగుగా పనిచేయును. గర్భాశయరోగాలకుఔషధరాజము. (3)

RAYMANN LABORATORIES,
Post Box No 12210 - Calcutta.
సోలడిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

HEWLETT'S

హ్యూలెట్సు మిక్చర్
ఎల్లప్పుడు
అజీర్ణము
కడుపులోని
వ్యాధులకు
ఏవయస్సునైనను
నిరపాయకరమైనది.
70ఏండ్లకుపైగా పేరొందినది
K-23
కెమిస్టు లందరివద్దను, బజార్లలోను దొరకును



స్వస్తిక్ 777 నూనె సోపు

స్వస్తిక్ ఆయిల్ మిల్స్, లి. (Reduced) వారాల, బొంబాయి 15. బ్రాంచీలు: 21 కాంట్రాక్టర్ స్ట్రీట్, మద్రాసు.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. :: Tele: 'OVERMATCH'

సరస్వతీ టాకీస్ లో
18-12-43 శుక్రవారం నుండి
తల్లిప్రేమ — (తెలుగు)
పి. కన్నాంబ అండ్ సి. యస్. ఆర్. నటించిన చిత్రము.
ప్రతిదినము రెండు ఆటలు సా॥ 5 45 కు, రా॥ 9-45 కు
వచ్చేవారం:—"జంగిల్ ప్రిన్సెస్"—హిందీ.

ప్రేక్షకులదృష్టియంతయు
మంచిలిలో
రమోలా మీదనే
వాలియున్నది.

జ్యోతిప్రకాశ్, గ్యాని,
రాందులారి నటించిన ఫిలిమ్.
ఇప్పుడు ప్రదర్శింపబడుచున్న స్థలములు.
కృష్ణా టాకీస్ రాజమండ్రి. | పాండురంగ టాకీస్ ఏలూరు.
24-12-43 నుండి భీమవరం, వెల్కంటాకీసులో



లోకల్ అమ్మకందార్లు:—
ది ఆసియా ఎలక్ట్రిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
హెడ్ ఆఫీసు: బొంబాయి, కలకత్తా, మద్రాసు.
మరియు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.
(657 స్టార్టు చేయుటకు & లైటుకు
మిలిటరీ సర్వీసులవల్ల నిలిచిపోయిన సప్లయిలను అవకాశములేనందున పునరారంభించుచున్నాము.

ముద్దులొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును బడయజాలని గొప్ప అస్తి, ముద్దులొలుకు ముఖారవిందము.
వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే నిసర్గమైన సబ్బు. వేపనూనె చర్మమునకు అనూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.
ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.
మార్గో సబ్బు
టాయిలెట్ & మెడిసినల్
కలకత్తా కెమికల్


ధాన్యం ధరల నిర్ణయం

త్వరలోనే జరుగునని రావు మూర్తిగారి ప్రకటన

(మా ప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, డిశంబరు 17:—

మద్రాసు గవర్నరుగారి ఆధ్వర్యములో యస్. వి. రామమూర్తిగారు ఇవతలి ధాన్యాముల ధరలను, రైతులను, మిల్లు ఆసాములను, కొనుగోలుదారులను సమాలోచన పరచి బెజవాడ పబ్లిక్ లైబ్రరీ ఆఫీసులో నిన్న సాయంకాలం సభ చేసిరి.

అరుసుమిల్లి గోపాల కృష్ణయ్యగారు (యం. యల్. సి.) రావుసాహెబు పలభ సేని బాపయ్యగారు ఇంకా మరికొందరు రైతుప్రముఖులు రామమూర్తి గారితో మాట్లాడిరి. ధాన్యానికి బియ్యానికి స్థిరమైన నర త్వరలో గవర్నమెంటు నిర్ణయిస్తారని నీ, ఆ హోరధాన్యములకరప్రోలు ఆర్డరును నెంటనే ఆమలుపరచి అందుకు భిన్నంగా వ్యాపారం చేసేవారిని నిర్దాక్షిణ్యంగా శిక్షిస్తారని తెలిసింది. గవర్నమెంటువారు ఏ ధరకు ధాన్యం కొంటున్నారో ఆ ధరకు మార్కెటుధర త్వరలో నిర్ణయ కలదనియు తెలియుచున్నది.

విజ్ఞప్తులు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారు ఒక రాయబారవర్గముగా ఏర్పడి రామమూర్తి గారిని సందర్శించి మాట్లాడిరి. కార్యదర్శి సంగీత ప్రసాదరావుగారు ఈ రాయబారవర్గమునకు నాయకత్వం వహించారు. డి. మూల గోపాలరావు, కే. వి. నారాయణరావుగారు (యం. యల్. ఏ.) యీ రాయబార వర్గంలో ఉన్నారు. వ్యవసాయదారి పాలనలు ప్రాజెక్టులను శీఘ్రముగా గవర్నమెంటువారు పూనుకొని సాగించవలెననియు, ఎరువుల సప్లయి చేయవలెననియు, పప్పుధరలను చాలా కట్టుదిట్టముగా కంట్రోలు చేయవలెననియు యీ రాయబారవర్గమువారు కోరిరి. యుద్ధ ఋణపత్రములను ప్రజలచేత కొనిపించుటలో పరోక్షంగానైనా ప్రత్యక్షంగానైనా జనులను నిర్బంధించి జులుము చేయుట కూడదనియు వేడిరి. చెరకుపంట పండించవలెనే గాని నిర్బంధం లేకుండా పటమట పంపింపు ప్రాజెక్టును గవర్నమెంటువారు పూనుకొని సాగించవలెనని కూడా విన్నవించిరి.

రామమూర్తిగారి జవాబు

రామమూర్తిగారు ఇలా జవాబుచెప్పారు: చిన్న చిన్న ప్రాజెక్టుల పని త్వరలోనే ప్రారంభింపబడును. పెద్ద ప్రాజెక్టుల సంబంధించిన ఎస్టిమేట్లు సిద్ధపరచి యీ దానంతరం ఆ పెద్ద ప్రాజెక్టుల పని ఉపక్రమించుటకు సిద్ధంగా నుండును. పటమట పంపింపు ప్రాజెక్టు క్రింద భూములలో చెరకు వెంట పండించవలెననే నిర్బంధము లేదు. ఈ ప్రాజెక్టు విషయంలో తగినంత శ్రద్ధ శక్తి ప్రజలు చూపించగలయెడల దానిని విరివించడమగును.

ఆంధ్ర రైసు మిల్లుల ఆసాముల విజ్ఞప్తి

ఆంపాటి కనకయ్యరావు, కే. నాగభూషణంగార్ల నాయకత్వమున ఆంధ్ర రైసు మిల్లుల సంఘ తరఫున ఒక రాయబారవర్గం రామమూర్తిగారిని దర్శించి యీ క్రింది విషయములను విన్నవించెను:—

విక్రయపన్ను ఇంకా అమలులో ఉండటం బాగాలేదు. అదన్నిగాక మన్యపు శేఖరం స్థాపించిన తర్వాతకూడా యీ అమ్మకపు పన్ను మూడింతలుగా హెచ్చించబడింది. ఇది ఇంకా అన్యాయం.

బెజవాడ ధాన్యం వర్తక సంఘమువారున్ను పశ్చిమ గోదావరిధాన్యం వర్తక సంఘమువారున్ను రామమూర్తిగారికి తమ విజ్ఞాపనలను నివేదించుకొన్నారు.

తంగిరాల రామస్వామిగారి నాయకత్వమున గుడివాడ రైసుమిల్లుల సంఘమువారు కూడ తమ విజ్ఞాపన నివేదించారు.

అల్లూరు, పన్నారావుపాలెం, మల్కాపురం గ్రామములలోని వ్యవసాయకూలి సమస్యలతో ఆ ప్రాంతపు పొగాకు తరఫున కోటేశ్వరరావుగారి నాయకత్వమున ఒక రాయబారవర్గము రామమూర్తిగారిని సందర్శించి, గ్రామస్థులకు స్టాండర్డుగుడ్డను సప్లయి చేయుట విషయములో గవర్నమెంటు వెంటనే శ్రద్ధ వహించవలెనని విన్నవించిరి.

గవర్నమెంటువారి చేకూరితాల కొర్కాలను, చుండూరి వెంకటరెడ్డిగారి కర్మగారమును రామమూర్తిగారు సందర్శించిరి. చుండూరి వెంకటరెడ్డిగారింటికి వెళ్లి, రామమూర్తిగారు రైలుస్టేషనులో తమ పైనులు రైలుబండి వెలుపలనుండే పత్రికా ప్రతినిధులను దర్శనమీయరని పత్రికా ప్రతినిధులకు కావలసిన అంశములను వివరించి వెళ్లిరి. తెలుగులో యీ రీతిగా పత్రికా విశేషములు సంపాదించుటకు ఏర్పాటుకారియున్న ఇంతకన్న మరి ఉదాహరణ అవసరమా?

చిత్తూరుజిల్లాజడ్జి రిమార్కులు

రికార్డులోనుంచి తీసివేయు నగత్యం లేదు

హైకోర్టు న్యాయమూర్తుల నిర్ణయం

చెన్నపట్నం, డిసెంబరు 16:—

ఆహారధాన్యాల కంట్రోలు ఆర్డరుక్రింద విచారణ జరిగిన ఒక కేసు సందర్భంలో చిత్తూరుజిల్లా సెషన్సుజడ్జి డబ్ల్యు. డి. న్యూహామ్ చేసిన రిమార్కులను రికార్డులలోనుండి తీసివేయనక్కరలేదని నేడు హైకోర్టు న్యాయమూర్తులు చీఫ్‌జస్టిస్, జస్టిసు లక్ష్మణరావుగారలు తీర్మానించారు.

జిల్లాజడ్జి రిమార్కుల రికార్డులలో వుండరాదని ప్రాసిక్యూషన్ పక్షాన హైకోర్టులో దాఖలైన ఒక పిటిషనును డిస్మిస్ చేస్తూ న్యాయమూర్తులు పైవిధంగా తీర్పు చెప్పారు.

పల్మనేరు గ్రామవాసి ఒక వర్తకుడు లైసెన్సులోని పరిమితిని మించి ధాన్యం స్టాకు చేసినందుకని, అతడిని సబ్ డివిజనల్ మేజస్ట్రేటు శిక్షించి 50 రూపాయల జరిమానావిధించి వర్తకునిస్టాకును (కేసుకు సంబంధించిన అంతవరకు) జప్తుచేయించాడు. జరిమానా కట్టివేసి వర్తకుడు స్టాకు జప్తుచేయకుండా గాదని అపీలుచేశాడు. జిల్లాజడ్జి న్యూహామ్‌గారు అపీలు విచారించి వర్తకుని పక్షంగా తీర్మానిస్తూ ఈ విధంగా జడ్జిమెంటులో రిమార్కులు వ్రాశాడు:—

"ఒక కొత్తచట్టం అమలులోకి వచ్చినప్పుడు కొందరు దానిని ఉల్లంఘించునట్లు, తెలియక నేరంచేసిన వర్తకులకు తగు శాస్త్రిక శిక్షనేసి, శిక్షపెన్నడు పొందడానికి వారికి అవకాశాన్ని కల్పించవలెను. గట్టిగా చర్యలు కొనవలసిందేగాని, చాకచక్యంతో నాటకీయ్యధోరణితో అధికారులు ప్రవర్తించవలెను. అచిరంగా న్యాయమైన సమర్థనాన్ని అధికారులు ఆనపరించడమే ప్రజల సహకారం పొందడానికి రాచబాట. అంతేగాని చట్టం అమలయ్యే కొత్తలో ఎరుగక నేరం చేసినవారికి కఠినమైన శిక్షలువిధించి, ప్రజలను బాధించడమంటే అధికారులకు పరదా ఆనిపించడం మహాఘోరం. ఉద్యోగులు, కాపరులు ప్రజలకు సహాయపడవలెను, గాని వారిని దూరము చేసుకోరాదు గదా!"

పై రిమార్కులు తమ దృష్టిలో అంతి సముచితమైనవిగా కపోయినప్పటికీ, గిరాస్తులోనుంచి వాటిని తీసివేయవలసిన అగత్యం ఏమీ లేదని హైకోర్టు న్యాయమూర్తుల అభిప్రాయం. కేసుకు సంబంధించినమాత్రమున్నటంచి, ఈ రిమార్కులు సెషన్స్‌జడ్జి చేయకుండా వుంటే బాగా వుండేది; అయితే న్యాయమూర్తులు అభిప్రాయములను స్వేచ్ఛగా వెల్లడించడానికి అవకాశం కూడా వుండవలెను. గనుక ఈ సంగతి సందర్భాలను గమనించి న్యూహామ్‌గారి రిమార్కులు రికార్డులలోనుంచి తీసివేయవలెనని తాము ఆజ్ఞాపించజాలమని హైకోర్టు న్యాయమూర్తులు నుడివిరి.


తమిళనాడు టాకీసువారి 'చెంచులక్ష్మి'లో నాయిక కమలా కోట్నీసు.

ఈ వారపు చిత్రాలు

తెలుగు:

పబ్లింగ్టన్—"కృష్ణప్రేమ"
సరస్వతి—"తల్లిప్రేమ"

హిందీ:

సాగర్—"నజ్మ"
పారగన్—"సాకర్"
స్టార్—"కిస్ మెట్"
సెలెక్టు—"గెస్ట్"
ప్రభాత్—"పై - కహానీ"

అరవం:

బ్రాడ్వే—"అరుంధతి"
గ్రాండ్ సన్—"మంగమ్మ శపథం"
గెయిటీ—"వారిశ్వంద్ర"

ఇంగ్లీషు:

రాక్సీ— Reap the Wild Wind
జెమ్టు ఎండ్—Larceny inc
న్యూగ్లోబ్—Hatter's Castle

దమ్ములపాడు ఖూనీకేసు ముద్దాయిల విడుదల

మదరాసు, డిశంబరు 16:—

గుంటూరుజిల్లా దమ్ములపాడుగ్రామంలో కల్లం కోటిరెడ్డి హత్యకేసులో అయిదుగురు ముద్దాయిలపై కేసు క్రోసి చేస్తూ నేడు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కింగ్, మహాబుద్దీన్ గారలు తీర్పు చెప్పారు.

గుంటూరుజిల్లా సెషన్సుజడ్జి గంధంపుల్లయ్యగారు, మరి నలుగురు ముద్దాయిలను దోషులుగా యెంచి వారికి యావజ్జీవ ద్వీపాంతర కారాశిక్ష విధించి వుండిరి. దీర్ఘవైరం మూలానహత్యజరిగిందనిప్రాసిక్యూషన్ కేసు.

ప్రాసిక్యూషన్ కేసు కొంత సందేహములకు తావుగలదిగా వున్నది. గనక ముద్దాయిలను విడిపించడమైనదని అపీలులో హైకోర్టు న్యాయమూర్తులు తీర్మానించారు.

న్యాయవాదులు శ్రీ వి. టి. రంగస్వామి అయ్యంగార్, శ్రీమతి సుబ్బమ్మదేవి దుర్గాబాయిగారలు ముద్దాయిలపక్షంవాదించారు.

6-వ వారము
17-12-43 శుక్రవారం నుండి
సూర్యకుమారి, భానుమతి, శాంతకుమారి, అర్జంకి నటించిన
కృష్ణప్రేమ
(తెలుగు)
ఈ చిత్రమును తప్పకుండ చూడుడు.
ప్రదర్శనాలు మామూలు.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమున్నలు, సెగ, సవాయివ్యాధులకు
గ్యారంటి చికిత్స: కాస్టాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.


మూడు నక్షత్రాల
శుద్ధమైనవనస్పతి నెయ్యిలో ఆరోగ్యానికరపసరమైన ఎ. బి. సి. డి. విటమినులు కలవు రుచిగానుండును. లోపమ్ములేదు.
ఏజన్సీ మరతులకు వ్రాసికొనుడు:—
(T. BROS) Agency Depot
Box No. 5515 BOMBAY.

★★ స్టార్ ప్రొడక్షన్సువారి బహూకరణము ★★
సహేలి
(ఆమె మిత్రము)
తారాగణం:
సహగల్,
రతన్‌బాయి,
ప్రమీల, యాకూబ్,
మహాజాడి (ఝుంలాలో చేరుపొందిన తార)
ఉత్తమ మగు ప్రేమ-మహత్తర మగు స్వార్థత్యాగము.
సీతి టాకీస్, గుంటూరులోను, ఇతర పట్టణములలోను
విడుదల త్వరలో కెమరు చూడుడు.
బుక్కింగుకు:
హిమాలయ టాకీ డిస్ట్రిబ్యూటర్సు, బెంగుళూరు సిటీ.

కడుపునొప్పికి
గురిగాకుము

కడుపునొప్పిచే బాధపడుచున్న యెడల, అధిక పులుపుచే ఆ బాధ మిక్కుటమగు. వరకు ఆలసింపక తక్షణమే నివారించును.
మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును సేవించుడు
ఈ పొడి కడుపునొప్పిని పోగొట్టి, అన్నాశయమందలి పులుపును, పుండును రూపుమాపును. ఇది నాలుగు విధములుగా పని చేయును. (1) ఎక్కువగా మన్ను పులుపును హరించును (2) గాలిని, పిత్తమును పోగొట్టును. (3) మంటబెట్టెడి కడుపులోని పదార్థమును ఉపశమింపచేసి, పూర్తిగా కడుపుచేయును. (4) జీర్ణశక్తిని తగ్గించు విష బీజములను నిర్మూలించును. ఈ మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ వైద్యశాస్త్ర నిపుణులచే ఆమోదించబడి పేరొందినది.
సీసాలలోను మరియు ప్రత్యేకముగా చుట్టియుంచబడిన మోతాదు పొట్లములు గల అట్టపెట్టెలలోను దొరకును.
హెచ్చరిక!
దొకరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్ మీద నుండు బ్రేండ్ మార్కు యున్నూ, ఆలెక్స్ సి. మెక్లీన్ సంతకమును గమనించుము.

మాటలు: పాటలు:
సముద్రాల రాఘవాచారి
త్వరలో విడుదల
తారాగణం:
నాగయ్య
నారాయణరావు
కమలా కోట్నీస్
లంక సత్యం
ఋష్యేంద్రమణి
గరుడాచారి

మొగవాళ్లే చులకనగా చూసేటి చెంచుపడుచు—ప్రణయమంటే ఏమిటో తెలియనిటి చెంచురాణి—ఆ యువకుడికి సాధారణంగా లభ్యమవుతుందా మరి!—కాని ఆ పడుచువాడూ అల్లా, అల్లా వదిలేవాడు గాడు. అతడూ మంచి దుడుకుపిండం. ఇంకోడింకోడయితే ఆ పిల్ల మందర 'ఉఫ్'మని ఎగిరిపోయేవాడు. ఇంతకూ ఆ పడుచువాడు ఎవ్వడో కాదు—అహోబిల నారసింహుడు. చరితార్థమైన అతని ప్రణయలీలా గానమే—
తమిళనాడు టాకీస్ వారి
చెంచులక్ష్మి
దర్శకుడు—ఎస్. సౌందరరాజన్

Edited, Printed & Published by S. Sambhu Prasad at thAeuhra Pdatrika Press, 7, Thambu Chetty Street, Madras